శ్రీ

# ఆనందబోధిని

సర్వవిషయముల చర్చజేయు మాసపత్రిక.

వినదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్ ।
కని కల్ల నిజము దెలిసిన మనుజుడె పో నీతిపరుడు ॥

| సంపుటము 3 | ౧౯౩౨-వ సం॥ జూన్ ౧-వ తేది, మదరాసు. | సంచిక ౧. |
|---|---|---|
| Vol. 3. | Madras—1st June 1932. | No. 1. |


## తృతీయ వత్సరము.

ఆంధ్ర సోదరసోదరీ మణుల ఆదరాభిమానముల వలననేమి మాపట్టుదల వలననేమి ఆనందబోధినికి రెండు వత్సరములు గడచి మూడవవత్సర మారంభమైనది. పత్రిక ప్రారంభింపబడుసరికే ప్రపంచవాతావరణ మంత బాగుగ కానుపింపవేదు. ఆర్థిక దురవస్థ వ్యాప్తించుటకు అప్పడపుడే కారుమేఘము లలముకొనుచుండినవి. కాని ఆంధ్రజనసామాన్యమునకు అవసరమగు పత్రిక లేని కొరత నెక్కువగ గమనించిన మేమీపత్రికను ధైర్యముతో ప్రారంభించితిమి. రెండు దీర్ఘవత్సరముల కాలము పట్టిన పట్టు విడువకుండగ తదేకదక్షతతో సాగించియుంటిమి. ఈరెండేండ్లలోనను దేశమందు అందునను ఆంధ్రదేశమందు అనేకమార్పు లుదయించినవి. రాజకీయపు టల బ్రహ్మాండమగు తీవ్రతతో పైకి లేచినది. అదేపసుయమునకు ఆర్థికసంకటము మిక్కుటమాయెను. రాష్ట్రమున పనిపాటలు లేక పోయినవి. ధరలు పడిపోయినవి. గాదులందలి గింజలు తరుగ లేదు. అమ్మెదు వారున్నను కొనెడువారు లేకపోయిరి. పన్నుల భారము, ఋణముల బాధ నానాటికి యెక్కువ కాజొచ్చెను. ఇందులకుతోడు ఆర్డినెన్సులు ప్రబలినవి. పాపము ఆంధ్రుల కేమి చేయుటకు కాలసేతు లాడకుండెను.

ఇట్టి పరిస్థితులందు ఆనందబోధినిద్వారా మొక్కవోని ధైర్యముతో పట్టుదలతో నిలచి ఆంధ్రదేశమునకు పత్రియంశమందునను సక్రమపథమును చూపించి

శాంతి వాతావరణమును నెలకొల్ప బ్రయత్నించియుంటిమి. ఆర్థినెన్నుల తీవ్రతను నిరసించుటలోనను, అచ్ఛమగు జాతీయత నుద్బోధించుటలోనను, సర్వమత సఖ్యతా సూత్రముల నరయుటలోనను, దారి తెన్ను తెలియనివారలకు సత్సలహాల నిచ్చుటలోనను తదేకదీక్షతో కృషి సల్పియుంటిమి. మా సదుద్దేశముల నర్థమొనరించుకొనిన కొలది మంది సోదరసోదరీ మణులు పత్రికా ప్రచారమునకు గాను కొంతశ్రమ కైకొని చందాదారులను గావించి చందా ఒక్క రూపాయనుండి యెక్కువ చేయవలసినదిగ సలహా నిచ్చిరి. పత్రిక ప్రతిఆంధ్ర గృహముయొక్క అందుబాటులో నుండవలయుననుటయే మా ప్రథమాశయమగుటచే సంవత్సర చందా ఒక్క రూపాయగనే యుంచ నిశ్చయించితిమి. ఆంధ్రసోదరసోదరీ మణులు మాకు గత రెండువత్సరముల పొడవునను ప్రోత్సాహమొసంగి యుండినను మేమనుకొనినంతమంది చందాదారులు చేరియుండలేదని మాత్రము వ్రాయజాల నందులకు మన్నింతురుగాక. కాని మా ధైర్యము మాత్రము యిసుమంతయేనియు తగ్గలేదు. ఈవత్సరము మేము వాంఛించు సహాయము తప్పక రాగలదని హృదయపూర్వకముగ నమ్ముచు పత్రికా ప్రచురణమును సాగింపతలపడితిమి. కాన ఆంధ్ర సోదరసోదరీ మణులు విరివిగ చందాలను చెల్లించి పత్రికయెడ గల ఆదరణను వెలిబుచ్చెదరు గాక.

## మతవిద్వేష దురంతకథనము

మతమనుపేరిట మన దేశమునందు హిందూ మహమ్మదీయులమధ్య సంభవించుచుండిన సంఘర్షణము ఆనాటికానాడు తీవ్రస్వరూపమును దాల్చుచు ఘోర దవానలమువలె భారతదేశ ప్రజావనమునుదహింపుచున్నది. మతమనుదానికి సరియైన యర్థమును గ్రహింపజాలక యుభయమతములందలి మూఢులు ఇట్టి దుర్నయములకు గడంగుచున్నారు. మతమనగా పద్ధతి యని యర్థము. అదియే విస్తరించి చెప్పవలసినచో భగవంతుని జేరుటకై యేర్పడినపద్ధతులని యర్థ మిచ్చును. మన నిత్యాభ్యాసములలో నొక్కొక్కనికి నొక్కొక్క పద్ధతికలదు. ఒకపద్ధతిననుసరించువాడు మఱియొక పద్ధతి ననుసరించువానిని తిట్టియు, కొట్టియు, హింసపెట్టియు దనపద్ధతి కనుకూలునిగ నొనర్చుట సమ్మతమా? అట్లే దైవారాధనయందు మతములు వేఱుగ నున్నను, అందఱు అట్టి దైవమును పొందుటలో సమానార్హులే కదా. ఎవ్వరెవ్వరి కెట్టిమతము నందు నమ్మకముగలదో నాయామతము నవలంబించి యీశ్వర సాక్షాత్కారము

బొందుటకు ప్రయత్నింప నర్హులు కాగలరు. మతములు భేదించినను అన్నిమతముల యొక్క లక్ష్యమొక్కటియే. అందఱు భగవంతునికి పుత్త్రులే. అట్టియెడ, సత్యమును గ్రహింపనిమూర్ఖులు మతమున కపార్థములనొనర్చి యొండొరు లొకరినొకరు కత్తులకల నుత్తరించుకొనుట యెట్టిఘోరమో చెప్పనలవికాదు. ఏమతముగాని అహింసాతత్త్వ విదూరము కాజాలదు. ఏమతగ్రంథముగాని అన్యమతస్థులనుకు నిర్దాక్షిణ్యముగ కఱకుకత్తులచే చించి చెండాడవలయునని శాసింపదు. అట్లుగాక కొందఱు విద్యావిహీనులగు 'మూర్ఖులు మామతము గొప్పదియనిన మామతము గొప్పది'యని మాత్సర్యగ్రస్తులై చెప్పరాని ఘోరకృత్యముల నాచరించుచున్నారు. అట్టివారు వారి వారి మతములకు విరుద్ధముగ ప్రవర్తించుచు, మతవిదూరులై, భగవంతునికి ఘోరాపచార మొనర్చువారనుట నిర్వివాదాంశము.

ఈసందర్భమున నిటీవలనే మొహరంపండుగదినములలో హిందూమహమ్మదీయులలో గొందఱొండొరులు అహంకారోన్మత్తులై, వన్యమృగములట్లు ఘోరముగ బోరాడికొనుచు, నొండొరులను మోదుకొనుచు, చంపుకొనుచు, పవిత్రస్థలములను భగ్నమొనర్చుచు. ఇండ్లను దహనమొనర్చుచు, నొకరిసొత్తుల నొకరు దోచుకొనుచు చెప్పరాని దురంతములకు గడంగిరి. తత్ఫలితముగ శతసంఖ్యాకులగు ప్రజానీకము హతమార్పబడి, క్షతగాత్రులుగ నొనర్పబడిరి. ఇట్టి దురంతకథనమువినిన యెట్టి కర్కశహృదయుమైనను ద్రవింపకమానదు. ఇట్టి దురంతకథనమునకు మూలకారణము కేవలము విద్యావిహీనులగుకొంతమంది మూర్ఖస్వభావమేగాక, యిఱుమతములందలి ప్రజానీయకులయొక్క యాందానాన్యభావముగూడ నై యున్నదనవచ్చును. ఇప్పటికైన నిఱుమతముల ప్రజానాయకు లొకటియై నిష్పాక్షికబుద్ధితో, కృషి సల్పి, యిఱుమతములయందలి విద్వేషమును బోకార్చి, యైకమత్యమును పెంపొందింప బాటువడుదురుగాక.

# మిర్చి-మసాలా—

(ప్రపంచవీక్షణ.)

**పాత్రోగారి అప్రస్తుత ప్రసంగము**:—సర్. అన్నెం పరశురామపాత్రోగారు 7-5-32 వ తేదీన తిరుచునాపల్లియందు జరిగియుండిన జస్టిసుపక్ష సమావేశమున కధ్యక్షత వహింపుచు గావించియుండిన యుపన్యాసము నిజముగ యేపదేండ్ల క్రిందటి భావములతోనే నిండియున్నవనుటలో అతిశయోక్తి యించుకేని యులేదు. వీరు వాకొనినరీతి స్వదేశీతత్వమును స్వర్గీయ సర్. త్యాగరాయశ్రేష్ఠి గారు వ్యాప్తిగావింప బ్రయత్నించుట వాస్తవమేగాని తత్పక్షనాయకులగు సర్ పాత్రోగారే యెంతవరకు దానిని మననము చేసికొని ఆచరణకు గొనివచ్చియున్నారో మేమెరుంగగోరెదము. కాంగ్రెసు కార్యక్రమమును, వారి ఆశయాదర్శములను తిట్టుటతోనే తమ యుపన్యాసమంతటిని సాగించిరి. కాని జస్టిసుపక్షము యొక్క నేటి యాదర్శమేమో, భావికార్యక్రమమేమో విశదముగ వివరింపరైరి. జస్టిసు పక్షముయొక్క భావములు విశాలమైనవని వీరు తెలిపియుండుట మాకర్థమగుటలేదు. ఇంత దనుక బ్రాహ్మణేతరపక్షముగ నుండిన జస్టిసు పక్షమందు బ్రాహ్మణులు జేరవచ్చునని తీర్మానించుటతోనే ఒక్కమారుగ గయీమహాసంస్థ కేవలము రాజకీయకక్షిగామారినదని వీరు తలంచుచున్నారా? అదియే వీరి యభిప్రాయమగుచో అది కేవలము పొరపాటని మానమ్మకము. జస్టిసు పక్షము యింతవరకు గలిగియుండిన ఆదర్శము నెరవేరినది. అందువలన ఆపక్షముయొక్క అవసరమింతేని నేడు కానబడుటలేదు. అదియుగాక యిదివరలోనైనను జస్టిసు పక్షము నిజముగ బ్రాహ్మణేతరాభ్యుదయమునకు పూర్తిగ పాటుపడియుండలేదని నొక్కివక్కాణింప గలము. నిజముగ నీపక్షము బ్రాహ్మణేతర పక్షమే యగుచో కాంగ్రెసు మున్నగు రాజకీయపక్షములకు చెందిన బ్రాహ్మణేతర సోదరులు ఆయా సంస్థలయందు ప్రత్యేక ప్రాముఖ్యము నందు సహాయముల సంతసింపవలసి యున్నది. జస్టిసుపక్షము యిదివరలో యిట్టి వర్తనమును ప్రదర్శింపక పోవుటయే గాక యితరపక్షము లందలి బ్రాహ్మణేతరుల మీాద దుమ్మెత్తిపోసినది. ఇంతకును సర్ పాత్రోగారికే నిజముగ

జస్టిస్ పక్షము మీద అభిమాన మున్నయెడల యితరపక్షముల తిట్టుటను మాని స్వపక్షాభివృద్ధి కవసరమగు సలహాలనే పేర్కొని యుందురు. అట్టిది లేనినాడు వీరి యభిమతములు లోకమే గురుతింపగలదు.

బ్రిటిషు ఫిలిముల దుర్గతి:—ఎంతటి తలక్రిందుల తపస్సు గావించినను బ్రిటిషు ఫిలిములు అమెరికా ఫిలిములతో సరిసమానస్థితికి యింతవఱకు రాలేకపోయినవి. అందువలననే కడకు బ్రిటిషు సామ్రాజ్యమందలి దేశములుకూడ వీటిని నిర్లక్ష్యభావముతో చూచు చుండుట. జపాను దేశమునకు బ్రిటిషు ఫిలిము లక్కరనేలేదు. అమెరికా కంతకన్న అవసరములేదు. జర్మనీదేశ మందలి కార్మికజనము స్వదేశీపరిశ్రమ నభివృద్ధి గావించుకొనుటకే చూచునుగాని ఇంగ్లీషుఫిలిములను ఆదరింపదు. ఇంక రష్యా ప్రాంతములకీ ఫిలిములు అసలు రానేరాకూడదు. ఇట్టి పరిస్థితులందు, ఆస్ట్రియా, న్యూజిలెండ్, ఇండియా మున్నగు దేశములలో కొంతవరకు వీటిని ప్రదర్శింపవలసి యున్నది. నూజిలెండు, ఆస్ట్రేలియా దేశములలో నూటికి 5 వంతుననే బ్రిటిషు ఫిలిములు ప్రదర్శింపబడు చున్నవి. దక్షిణాఫ్రికాకు కళాసామర్థ్యములేని బ్రిటిషు ఫిలిము లవసరములేదు. ఇండియాలో నూటికి 1 వంతున బ్రిటిషు ఫిలిములు చూపబడుచున్నవి. బ్రిటిషు సామ్రాజ్యమందంతటను ఇంగ్లీషు ఫిలిములే చూపబడులాగున చేయవలయునని ఆంగ్లేయులు పార్లమెంటులో మొరబెట్టు చున్నారు. ఈసమస్యను గురించి తగిన యేర్పాటులు రానున్న ఒట్టావా సమావేశ సమయమున గావింపవలయునని ఆంగ్లేయులు తలపడియున్నారు. కాని యీనిర్బంధ బ్రాహ్మణ్యమును సాగించుటకన్న అంతకంటె యెక్కువగ వీరేల అభివృద్ధి గావింపరాదు? అందులకు సమర్థత లేనిచో దూర్పుదెస తిరిగి నమస్కృతు లాచరించి యూరుకొనుటయే ఉత్తమము. కాని యీరీతిగ యితరులను నిర్బంధింపతలపడుట కేవలము అన్యాయము; చేతగానితనము.

పంచానన మీద విషప్రచారము:—ఎవ్వరేని యేదేని ఉత్తమకార్యాచరణమునకు తలపడినచో అందులకు అసమర్థులును, యీర్ష్యాళువులును అడ్డుగట్లువేసి వితండవాదములను సాగించుటకు వెంటనే పూనుకొనియెదరు, సుమారు పదివత్సరముల నుండియు తదేకదీక్షతో విశ్వకర్మ సంఘాభివృద్ధి కొఱకై పాటుపడుచున్న "పం

చానన పత్రిక” మీాదకొందరు విషప్రచారము చేయుచుండుటను మేము చాల కాలమునుండియు నెరుంగుదుము. కడకీ పంచాననపత్రికావిషయము శాసనసభ లోనికి కూడ నీడ్వబడినది. విశ్వకర్మ సంఘమునకు చెందిన ప్రభుత్వాని యామకసభ్యుడు శ్రీగానాల రామమూర్తి గారుండగ వేరొక సంఘసభ్యుడు పంచానన పత్రిక విషయమును సభయందు చర్చకు గొనివచ్చుట కొంత వింతగ నేయున్నది. కడ కీ విషయమునకును శాసనసభకును సంబంధము లేనట్లుగ వొకమూలకు త్రోసివేయబడియుండుటను నీాసరికే పాఠకు లెల్ల రెరుంగుదురు. "పంచానన" పత్రికకు స్వసంఘీయులు ఆదియందు ఆదరణము నొసగుచుండినను కుచ్ఛితులు చేయుచుండిన వ్యతిరేక విషప్రచారమునకు ఫలితముగ కొందరమాయకులు నమ్మటచే నేడు పత్రికకు సహాయము తక్కువగ నున్నది. ఐనను తత్పత్రికా నిర్వాహకులు యెంతటి యిడుమలందేనియు పత్రికను నిలుపకుండ నిర్వహించుచున్నారు. ఈపత్రిక యెడ కొందరు స్వార్థపరులు కసిబూనియుండుటకు కారణము పాఠక మహాశయులు యెరుంగగోరెదరు. పంచానన పత్రిక విశ్వకర్మసంఘము యొక్క మొత్తపు అభివృద్ధికి పాటువడుచున్నది. ఏకొలదిమంది స్వార్థపరులో మతయొక్క అక్రమాభివృద్ధికిచేయూతనొసంగమన్న అందుల కదిసిద్ధపడదు. అందువలననే న్యాయమునకై పాటువడు నీా పంచానన మీాద స్వార్థపరులు ధ్వజమెత్తియున్నారు. ఏదియెటులున్నను పంచానన పట్టువిడువకుండ సంఘోన్నతికి కృషిసలుపగలదని నమ్ముచున్నారము. విశ్వకర్మ సంఘీయులు తమకై సేవయొనరించుచు యిడుమలపడుచున్న పంచానన పత్రికాభివృద్ధికి పాటుపడ వలసియున్నది. కుచ్ఛితులొనరించు విషప్రచారము నెంత మాత్రమును లెక్కసేయక యెక్కువమంది చందాదారులగుటతో ఆర్థికస్థితిగతులను చక్కజేసి విధ్యుక్త ధర్మములను నిర్వహించెదరు గాక.

**స్వయ.** ది. బ. టి. వరదరాజులునాయుడుగారు:—గతనెల 5-వ తేదీ రాత్రి ది. బ. వరదరాజులు నాయుడుగారు జీవయాత్రను చాలించిరని యీా సరికే పాఠకమహాశయు లెరిగియే యుందురు. వరదరాజులు నాయుడుగారి ప్రజాజీవమును చూచి హార్షింపనివా రుండరె జస్టిసు పక్షమును మూర్ఖపునియమములనుండి వేరుచేసి సక్రమపథమున నడుపతలపడిన నాయకులలో వీరు ప్రథములు. వీరు ఉద్యోగము

నుండి విరమించిన నాటినుండియు బ్రాహ్మణేతర పక్షాభివృద్ధికి సక్రమముగ పాటువడి ఆపక్షమున కొకకార్య క్రమము, ఒక చరిత్ర వెలయులాగున చేసియుండిరి. మదరాసు నగరమున నిర్బంధ ప్రాథమిక విద్యావిధానము ప్రవేశపెట్ట బడుటకు యీమహనీయుని పట్టుదలనే కారణము. సత్యప్రీతి, ఆధ్యాత్మిక చింతనముగల యీమహనీయుని ఆత్మకు శాంతి యొనగూడు గాక.

# ఆనందబోధిని

తృతీయ వత్సర విజయారంభము

మా ఆనందబోధినికి మూడవవత్సరము ప్రవేశమాయెను. ఈ పత్రిక యానాటికానాడు దినదిన ప్రవర్ధమానమై, ఆంధ్రావనిలోని ప్రతియింటను ఎత్తువారిచేతి బిడ్డయై యలరారు చున్నది. ఈవత్సరము క్రొంగ్రొత్త చిన్నె వన్నెలతో నలరారుచు నాంధ్రావనిలో దేశభాషయందలి మాసపత్రికలకెల్ల దలమానికమై యాంధ్రులందఱి మన్ననలకు బాత్రులు కాగలదని మాయాశయము. ఈవిషయమున యీపత్రికయొక్క పెంపుసొంపు లన్నియు నాంధ్ర ప్రజానీకము యొక్క ప్రోత్సాహముపై నాధారపడియున్నవిగాన నెల్లరు చందాదారుగాఁ బ్రార్థితులు.

☞ నేడే మీ చందాలను మనియార్డరు చేయుదురని కోరుచున్నాను.

# వసంతగానము

శ్రీకృష్ణ భాస్కర కవులు

వెలుఁగు రాయఁడు పశ్చిమజలధిలోన
మునిఁగి దేలుచు నానంద మొనయుచుండె.
వింత కెంజాయ దిక్కుల పిక్కటిల్లి
లోకమంతయు ప్రబ్బి యనేక విధుల
నైక్యమాయెను ప్రకృతి భాగ్యంబులోన,
తూర్పు తొయ్యాలి చలువల దోరనుఁగూడి
పాలమున్నీటి తరగల పాన్పుపైని
తేలియాడుచు లోకంబు లేలుచుండ
సహజమాధుర్య రవముల సాటిలేక
పాడుచుండెను పికములు ప్రణయగీతి.
ఆయరే! నాటి సౌందర్య మతిశయంబు
జూచి చెప్పిన జాడల సొరిది లేదు,
గండు కోయిల సాయంబు గాంచి పొంగి,
కలువరాయని స్నేహంపు కలిమి మెఱసి,
దాటి నక్షత్రమండలిఁ దళుకుమంచు,
మెఱసి కొంతవడి కది సమీర మగుచు,
మారి, వీచెడు నునుగాలిఁ జూఱఁ గొనుచు,
పూవుఁ బొదరిండ్లఁ దాగు నెత్తావులపుడు,
మత్త మధుపంబులకు దాము మార్గమిచ్చి,
క్రొత్తకాడంబరీషరబత్తు లిచ్చి
పొచ్చెమింతైన లేని సంపూర్ణ ప్రేమ
పురులఁ గొంచును గానాబ్ధి పొరలినట్లు
పాడుచుండఁగ దిక్కులఁ బరువులెత్తి,
విరజకెలకుల నంబర వీధులందుఁ
బారి ఏకమై తారాపథంబు దూరి,
కరఁగి ప్రవహించు లేలేతగాలి తెరల
పొందుగావించి నాకర్ణపుటము జేరి.
సోలి లీనమై సంపూర్ణ సుఖము గూర్చు
సకల సంపదరుచు లీ వసంతమందు.

# శిస్తు చెల్లింప పిల్లల నమ్ముట

(ఎగ్నెస్ స్మెడ్లీగారు)

చీనాదేశము యొక్క ఆధునికపరిస్థితు లేరీతి నుండునదియు పరిశీలించుటయే నాయొక్క ముఖ్య కర్తవ్యము; అందువలన నాయీ ప్రయత్న సమయములందు చీనావ్యవసాయ దారులస్థితిగతు లేరీతి నున్నవియో యెరుంగవలె ననుకొంటిని.

చీనాదేశములో ధాన్యము, గోధుమలు, పట్టు పంటలు యెక్కువగా కలవు. వీటితోడ పూర్తిగ నిండియుండు క్వాంగ్ టన్ ప్రాంతములను తిలకించినయెడల చీనాయందలి వ్యవసాయదారుల యొక్క స్థితిగతుల నెరుంగవచ్చును. అందువలన ఆప్రాంతములకు ముందుగ వెడలితిని.

మధ్యమ క్వాంగ్ టన్ లో విశాలములగు వరిపొలములున్నవి. సరియగువర్షము కురిసిన యేడాదియీ ప్రాంతములను తిలకించుచో ఆదృశ్యము నయనానందదాయకమై యొప్పుచుండును. పసిడిబంగారమువలె పండియున్న వరిచేలను తిలకించిన పొలములను చూచి చీనాస్త్రీలు అపరిమితానందమును నందుచుందురు. వరిపంట తరువాత యీప్రాంతములందు గణనీయమగునది పట్టు ఉత్పత్తి. వేలకొలది యకరములభూమి పట్టుపురుగులను పెంచెడి మల్బరీతోటలతో నిండియున్నవి. ఈతోటలను పెంచి యందు పట్టుపురుగులను పోషించునది భూమినికౌలుకు గైకొన్న రైతేయైనను అతడు పాపము వరుసగ మూడు పంటలలో నష్టపడి నాల్గవపంటను దుఃఖముతో కృంగిన హృదయముతో సాగించవలసి యుండును. ఈప్రాంతములందలి యీపట్టు పరిశ్రమయందు 75,000 మంది స్త్రీలును 4,500 మంది పురుషులును కృషిసల్పుచున్నారు.

వత్సరమునకు 8 పట్టు పంటలను రైతులుసాగింతురు. ఇందులో మూడు పంటలకు పూర్తినష్టము. నాల్గవపంటకు లాభములేక పోయినను ఆపంటపెట్టుబడి ధనమునిచ్చును. యింకేటు చూచినను మిగిలిన 4 పంటలవలనను కొంతలాభముండవలయును. దానితో రైతు కవులుధనమే చెల్లించగలడా? అప్పు తీర్చగలడా? లేక కుటుంబమునే పోషించగలడా? ఇట్టి దారుణపరిస్థితులందు పట్టుయొక్క ధర పడిపోయినది. కాన పట్టు ఉత్పత్తికి కృషియొనర్చు రైతు జీవితము కష్టభూయిష్టమై యుండునని వేరుగ చెప్పనవసరములేదు. ఈపరిశ్రమయందుగల రైతులు ఒకనాటి కంటె ఒకనాటికిని దారిద్ర్యదావానముల కింధనమై పోవుచున్నారు.

ఫలవిహీనమగు వ్యవసాయమువలన పొట్టలు పోసికొనలేక వేలకొలదిగ స్త్రీపురుషులు యితర దేశములకు వలసపోయి యున్నారు.

ఈరాష్ట్రమందు 'జంకీ' 'లైలెంగ్' 'క్రైచో' అనుమూడు పట్టుమార్కెట్లున్నవి. ఒక్క జంకీయందే పట్టు ఉత్పత్తిచేసెడి రైతులు 125,000 మంది కలరు.

## రైతు జీవనము

మల్బరీతోటలందును, పట్టు పారిశ్రామికాగారములందును వృద్ధిచేయు రైతులయొక్క యిండ్లను తిలకించితిని. అవి నాహృదయమునకు విచారము కలిగించినవి. అందు కడకు కష్టపడిన యాతడు శ్రమదీర్చికొనుటకు తగిన యుపకరణములు, సాధారణ సామగ్రులేనియు కానరావాయెను. ఈప్రాంతములందలి రైతులతో యేవిషయముగురించి సంభా

షించినను సమాధానములను బడయవచ్చును కాని రైతుసంఘములకు సంబంధించిన అంశముల ముచ్చటింపదలచిన వారలు మనతో మాటలాడరు. వారలు తినెడు ఆహారము చాల పేదదై యున్నది. నడుముకరకే వస్త్రములను ధరించుటనుబట్టి యీరైతులు అపరిమితమగు దారిద్ర్యము ననుభవించుచున్నారని గ్రహింపనగును.

పట్టును ఉత్పత్తిచేయు రైతులకు మించినయిడుమలను వరిమున్నగు ధాన్యములను పంటబెట్టు రైతులు అనుభవించుచున్నారు. ఇదివరలో భూమిని దున్నిపండించెడి రైతులుదేశమందనేక రైతుసంఘములను నెలకొల్పి తమకు న్యాయము జరుగులాగున గావించుకొనెడివారు. కాని నేడా సంఘములన్నియు కామింగ్ టాంగ్ ప్రభుత్వము కూకటివ్రేళ్లతో నిర్మూలన మొనర్చినది.

ఈరైతుసంఘములను నగరములనుండి వచ్చిన యువకులగు విద్యావంతులుస్థాపించి దేశసౌభాగ్యమునకు పాటుపడుచుండెడివారు. ఈసంఘముల మూలమున రైతులమధ్య నేర్పడుచుండిన సంఘీభావమును తిలకించిన పెద్దపెద్ద జమీందారుల వంటి భూస్వాములు ప్రభుత్వముతోచేరి వాటివిచ్ఛిత్తికై వ్యతిరేకప్రచారమును గావించి కడకు పశుబల సహాయముతో వాటిని నాశనమొనరించిరి. ఆసమయమున రైతు లనుభవించిన యిడుమలు చెప్ప నలవిగాదు. అంతటి దారుణములకు లోనైనవారు పాపము నేడు రైతు సంఘముల మాటయెత్తినంత నే యేకాంతముగ మాటాడుటకేనియు వెరగంది మనకడనుండి వెడలిపోవు చుందురు.

## రైతులకు భూమి లేదు.

ఈప్రాంతములందుగల రైతులలో నూటికి 99 మంది వంతున స్వంతభూములు లేనివారు ఆకారణమున పాపమీరైతులు భూస్వాములవద్దనుండి పొలములను కవులునకు తీసికొని పంటలు పండింపవలసియున్నది. చాలజిల్లాలయందు రైతుల స్థితి యిదే విధమం గున్నట్లునాకు చాలమంది తెలిపియున్నారు.

## కౌలు ధనమునకు బిడ్డలనమ్ముట.

ఈదేశమందలి కవులు ధనము అత్యధికమగుటచేత పాపము రైతులు చాలకష్టముల పాలగుచున్నారు. అందునను యిటీవల వరుసగ వర్షము లెగవేయుచున్న కారణమున రైతులదారిద్ర్యము, అశక్తియు యెక్కువ యగుచున్నవి. కొంతమంది రైతులు కౌలుధనమును చెల్లింపక, తమపైనున్న నిర్బంధములనుండి తప్పించుకొనుటకుగాను తమ కడుపున కన్నబిడ్డలను ధనికులగు భూస్వాములకును, పట్టువ్యాపారస్థులకును అమ్మివేయుచుందురు. ఈవార్తను నేనాదియందు నమ్మజాలకుంటిని. కాని పంటలుపండిన యనంతరము యిట్టి విషాదాంశముల నెన్నింటిలో మారుమూల గ్రామములందు స్వయముగ చూచియుంటిని.

ఈదేశమందలి భూమి అమరకపుపద్ధతి చాల విపరీతముగ నున్నది. ఒక జమీందారుకడనుండి పెద్దభూమి నొకధనవంతుడగు మోతుబరు అమరకమునకుగైకొని దానినివిభజించి లాభమునకు నలువురైదుగుర కిచ్చును, ఆనలువురైదువురును మరల నాభూములను విభజించి చిన్న చిన్న రైతుల కిత్తురు. ఈవిధముగ భారమంతయు పాపమువీద రైతుల భుజములబడుటయు లాభములు ధనవంతులందుటయు జరుగుచున్నది. పైవారలు లాభమందిన నందవచ్చును కాని పేదవారు యీవిధమున నష్టపడుచు, ఆకలి దప్పులచే అటమటించిపోవుచు చేయునదిలేక ఉదరపోషణార్థమై భార్యాపుత్రులను యితర రాష్ట్రములకు పంపుటయు ఎంత మాత్రమును సమంజసముగ లేదు.

ఈ దేశమునగల లక్షాధికారులగు ధనవంతులు తమసొత్తును రోడ్లు వేయుటలోనను, వంతెనలుకట్టుటలోనను ప్రభుత్వము తరపున పెట్టుబడిపెట్టి

పెద్దపెద్ద లాభముల నందుచుందురేగాని రైతులకు సాయమొనరించుట కొకించుకేనియు వినియోగింపరు. అందువలన రైతుకుటుంబములయొక్క రక్తమాంసముల పీల్చివేసెడి వడ్డీవ్యాపారస్థులు ప్రతిగ్రామమందును బయలుదేరి యున్నారు. వీరల తీక్ష్ణమగుఆగాయత్యములనుమితియనునదియే లేదు.

క్వాంగ్ స్టాంగ్, లాల్ స్టాంగ్ మున్నగు ప్రాంతములందును యితర రాష్ట్రములంగూనా విరివిగ నెలకొల్పబడిన రైతు సంఘములు విధ్వంసమొనరింప బడుటతో రైతులయిక్కట్లు మరింత యెక్కువగ పెంచివేయబడినవి. వీటిస్థానే వర్తకుల కు సాయపడుచుండు వర్తకసంఘములు దేశమందంతటను నెలకొల్ప బడినవి. వీటియందు ప్రభుత్వోద్యోగులకు జోక్యముకలదు. ఏనాడు రైతు సంఘములు ధ్వంసముగావింపబడినవో ఆనాడే రైతుల ప్రాణములు ఉక్కిరిబిక్కిరియగుటకు ప్రారంభమాయెను. వారల సాముదాయికకష్టనష్టములను సరిచేయగల సంఘములుగాని సంస్థలుగాని ఉద్యోగులుగాని లేకపోయిరి. అందులకు తోడు వర్తక సంఘములకు అండయై నిలచియుండు సైన్యముల యొత్తిడి యెక్కువ యాయెను. దానితో దారితెన్నులు లేని అమాయికపు రైతులలో చాలమంది ఉదరపోషణార్థము ఇతరములగు దుష్టపథముల బడవలసివచ్చెను. దేశమున బందిపోటు దొంగతనములు, దారిదోపుడులు యెక్కువయాయెను.

ఇట్టి పరిస్థితులే యీదేశమున యింకను కొన్ని యేండ్లవరకుండుచో సామాజిక విప్లవముసాగుట నిక్కువమనియు గోళ్లతో మీటవలసినది, గొడ్డళ్లతో మీటవలసి వచ్చుననియు తోచుచున్నది.

# దేశదిమ్మరి.

సైనికోద్యోగి ఏ. యస్. బట్లర్ పూనాలో లైసెన్సులేకుండా మోటారు మహావేగంగా నడిపాడు. నడపడమేగాక దారిప్రక్కనున్న ఒకపిల్ల మీద పోనిచ్చాడు. ఆయమ్మాయి చనిపోయింది. యిందుమీదకేసు! ఆయనకు 425 రూపాయలు జరిమానా వేశారు. న్యాయాధికారి, ఈజరిమానాలో 25 రూపాయలు కారుకు లైసెన్సు లేనందుకు, మిగత 400 లో రెండువందలు చనిపోయినపిల్ల తల్లిదండ్రులకు నష్టపరిహారార్థం యియ్యడం.

అంటే ఆపిల్లయొక్క వెల రెండువందలుగా నిర్ణయించాడా న్యాయాధికారి అని తేలుచున్నది.

ఈవిషయాన్నే కొంచం తల్లక్రిందులుచేదాం. కారు లైసెన్సులేకుండా నడిపింది హిందువుడు. కారుక్రింద పడింది ఇంగ్లీషుపిల్ల. అప్పుడు న్యాయం యేరూపంతాలుస్తుంది. నేరస్థుడు మొదట ఖైదులో రిమాండులోవుంటాడు. ఏనాలుగువేలో చెల్లించుమని కొన్నియేళ్లు కాకపోయినా కొన్ని మాసాలన్నా బందీయైయుండి బయటపడతాడు. కళ్లు లేని గుడ్డిపిల్లనైనాసరే తెల్లతోలువుంటే ఆమె వేలకొద్దీ విలువచేస్తుంది!

ఆ! తెల్లతోలు కెంతవిలువ యీబ్రిటిషు రాజ్యంలో!

కలకత్తాలో అబ్దుల్ సమద్‌కు దుర్యోధనునకు వాగ్యుద్ధం జరిగింది. ఆమాటలయుద్ధంలో మీగడ్డపు వెంట్రుకలు సాఫుసీదాగా వూడబెరుకుతానన్నాడట దుర్యోధనుడు. అందుమీద సమద్‌సాహేబుగారు మాననష్టపు దావా తెచ్చారు.

ఆసమయంలో చాలామందిసాహెబులుసాక్ష్యమిస్తూ "మాప్రాణాలకన్నా గడ్డాలేప్రధాన"మన్నారు.

ఇది చదివిన నాకు రెండుసందేహాలు. ఒకటి మగడుచచ్చినందుకు యేడవలేదుగాని తాను ముండమోసినందుకు ఏడ్చిందట యిల్లాలు. ఆసామెత నేటింతవరకు సమద్‌గారివర్తనం బుజువుచేస్తున్నట్టుంది. దెబ్బలాడినందుకుగాక గడ్డం వూడబెరుకుతానన్నందుకు ఆయనకేసుచేశాడు. తరువాత ముస్లిమ్‌సాక్షులు ప్రాణాలకన్న గడ్డాలే ప్రధానమన్నపుడు ప్రాణాలుపోయిన వాళ్ళగడ్డాలు తెగగోసి వాళ్లు యెందుకు భద్రంచెయ్యరా అన్నసందేహం కలుగుతుంది. మంటితో కలిసిపోయే ఆమాయకాయంతోపాటు ప్రాణాలకన్నాప్రధానమైన గడ్డాలుపోవడం అంటే ముసల్మాను మతానికి యెంతనష్టం!

* * *

ఇటీవల నందిగామతాలూకాలో జరిగిన విశ్వబ్రాహ్మణ మహాసభయొక్క ప్రారంభోపన్యాసం యిచ్చిన శ్రీసోమనాధ వెల్లటూరుగారుతమధోరణిలో "సంఘమునంతటిని నడిపింపశక్తిగల నాయకులు ప్రస్తుతం లేనందుకు వగచిరని" మే 6-వ తేదీ ఆంధ్రపత్రికలో ప్రకటింపబడింది.

ఇదిచూచేసరికి మళ్ళీ నాకు ఆలోచనలు బయల్దేరాయి "అఖిలభారత విశ్వకర్మోద్ధారణసంఘము (ది ఆలిండియా విశ్వకర్మా లిబరల్ ఫెడరేషన్)" వొకటివుంది. దీనికి శాశ్వతపు అధ్యక్షుడుగా శ్రీగానాల రామమూర్తిగారున్నారు. వీరు మదరాసు చట్టసభలో ప్రభుత్వంచేత నియమింపబడిన సభ్యుడు. మీదుమిక్కిలి ఆగ్రాలో జరగబోవు అఖిలభారత విశ్వకర్మ మహాసభకు అధ్యక్షులుగా వుండమని ఆహ్వానం వచ్చిందీయనకు. అంతేగాదు, యిదివరలో కాంగ్రెస్‌లో పనిచేసి చొక్కాని మళ్లించి జస్టిస్‌పక్షంలో చేరిన అఖండరాజకీయవేత్త. అంతేగాక ఆయన చెప్పినప్రకారం గాంధీమహాత్ముడంతటివానితో అభిప్రాయంలో భేదపడి నాయకత్వాన్ని నిరాకరించాడు. ఇంత రికార్డుగల గానాల రామమూర్తిగారు ఆంధ్రవిశ్వకళాపరిషత్తుగల విశాఖపట్నంలో మకాము పెట్టుకొని వున్నసమయాన్ని నాయకుడులేడని వగవడంచూస్తే నాకు సందేహం కలుగుతూవుంది.

కాని గానాలరామమూర్తిగారి నాయకత్వం ఆప్రాంతాలవార్లకు నచ్చలేదుకాబోసు! కాని శాసనసభల్లో వుండడముచేతనన్నా ఆధునిక రాజకీయవేత్తగా రామమూర్తిగార్ని అంగీకరించాలి. అందుకుకూడా యువకులైన వెల్లటూరుగారు గమనించలేదు. ఆలోచిస్తే వెల్లటూరుగారి భావాలు అర్థమౌతవి. రామమూర్తిగారి ఆర్జీమహాజర్లతో కూడుకొన్న రాజకీయాలు వీరికి నచ్చలేదు. మేము పేరుకు విశ్వబ్రాహ్మణుల మనుకుంటాము. ఉద్యోగాలు వచ్చినప్పుడు బ్రాహ్మణేతరులలో చేరతాము. భోజనాలు వచ్చినప్పుడు వేరేవుంటామనే రామమూర్తిగారి తత్వం వెల్లటూరుగారికి నచ్చకపోతే పాపం రామమూర్తిగారేమిచేస్తారు? పోలీసులాటీలు ప్రజలమీద చెలరేగుతూవున్నప్పుడు ప్రపంచమంత ఆఖరుకు తెల్లదొరలుకూడా విమర్శిస్తున్న సమయాన్ని పోలీసుచర్యలను రామమూర్తిగారు సమర్థించడము, వెల్లటూరుగారివంటి యువకులకు, మొత్తమీద విశ్వకర్మసంఘమునకు నచ్చకపోతే నచ్చకపోవచ్చును. కాని యిలాగు

నాయకు డనిపించుకొంటున్న రామమూర్తిగారం టగా లేరనడం యెలాగునన్నా కొంచం కష్టానికి కారణమౌతుంది.

నేనిలా నాయభిప్రాయాన్ని వెళ్ళగక్కుతో వుంటే ఆసంఘానికిచెందిన యిద్దరుయువకులు 'ఏమండీ! యీజోహుకుమ్ పద్ధతులు యింకామీరు కావాలంటారే! సత్యం, న్యాయంమాకుకావాలి.' అన్నారు. ఇంక నేనెలా రామమూర్తిగారి నాయకత్వాన్ని బలపరచి మాటాడను? ఇంతకూ ఆయన ఘనతను యెవరెరుగరు. యెరిగినవాళ్లు ఆనాయకత్వాన్ని తప్పకుండా వొప్పుకుంటాను? మిగత వాళ్లు వాళ్లకర్మాన్ని వాళ్లే చూచుకొంటారు.

* * *

ఇంగ్లాండు ప్రతివత్సరమును 6,000,000 పౌనుల విలువగల సారాయమును యితరదేశముల కంపుచున్నది.

* * *

మదరాసు నగరములో యింటియజమాని మరణించుచో ఆసమయమున విలపించుటకు కొంత మందికి ధనమిచ్చి ఆపనికి కొందరిని నియమించు ఆచారమాకలదు. అట్టులే ఆమెరికాయందు కొన్నికొన్ని నగరములయం దీమరణసమయముల విలపించుటకు కొందరునియమింపబడు ఆచారము నేటికిని కలగు.

* * *

పాశ్చాత్యదేశములందలి స్త్రీలపాదములు యిరువదియేండ్లకన్న యిప్పుడు పెరిగియున్న వంగదేశంలోని యూరపియను, ఆంగ్లోఇండియను విద్యార్థులకోసం 10,61,000 రూపాయలు కావాలని బెంగాలుశాసనసభలో కోరబడింది. అందులో వొక్కదమ్మిడీకూడా తగ్గించే అభిప్రాయం ప్రభుత్వానికి లేదని ఆర్థికసభ్యుడు అన్నాడు. 4 లక్షలు కలకత్తా విశ్వవిద్యాలయానికి యిస్తారు. 10 లక్షలు రూపాయలకుపైగా ఆంగ్లోఇండియన్ బాలుర విద్యకోసం వినియోగింపబడుతుందట!

బలే! యిది మహాబాగావుంది. భారతీయుల పిల్లలమాట యేమిటెండి. తెల్లతోలుపిల్లలకు తక్కువైతే యింక నేమన్నావుందా? కొంప మునిగిపోదూ!

* * *

బెంగాలులో పరిస్థితులు యిలాగువుంటే మన రాష్ట్రంలో విపరీతంగావున్నాయి. ప్రాథమిక విద్యకే యింతవరకు కేటాయిస్తూవుండి డబ్బులేదన్నారు. అందువల్ల చదువులేకపోతే పోయింది, కొన్నివందల పాఠశాలలు తోసివెయ్యమన్నారు.

నిజమే, చదువులేకపోతే చచ్చిపోతారా? యిదివరలో వున్నవాళ్లకందరకు చదువు వున్నది కనుకనా?

* * *

# అనుకూల దాంపత్యము

ఆరిస్టోటల్.

పురుషుని భావములో ప్రేమ యాంతరంగికమై, యగాధమై పైకిమాత్రము సామాన్యముగా గన్పట్టును. పురుషప్రణయము నావరించుకొని విజ్ఞానముండును. వీనియన్నింటిలో గూడిన గంభీరభావమే స్త్రీహృదయములో గౌరవపూర్వక పవిత్రప్రేమను దాగుకొల్పును. దీనింబట్టియే పురుషుడు ప్రణయదీర్జ్ఞానియనియు, వనిత దజ్ఞాన ప్రణయినియనియు జెప్పవచ్చును. అందువల్లనే సృష్ట్యాదినుండి భగవంతుం డిరువురి హృదయాంతర పేటికలలోను బరస్పర ప్రవిమల దాంపత్య ప్రణయమును దాచియుంచినాడు. చాలవఱకు జీవేశ్వర తత్త్వముపై నాధారపడియే దాంపత్యతత్త్వము విలసిల్లుచున్నది.

పుట్టుకతోనే పురుషుని బుద్ధిసూక్ష్మత యనుసరించును. స్త్రీని మనోవాంఛితాద్రధిమ యనుసరించును. ఇంతయేల? పురుషుడు జ్ఞానసంపాదన శక్తిని, సంపాదితజ్ఞాన గ్రహణమును, జ్ఞానగ్రాహ్యానంతర సుజ్ఞానమునకును జన్మించును. ఇంక స్త్రీయన్ననో, జ్ఞానమూర్తియైనట్టియు, పావనరాగమూర్తియైనట్టియు పురుషుని ప్రేమలతాంకురములో దన యనురాగలతను జతగూర్పవలయునను వాంఛకు జనించును. ఏతత్కారణము వలననే స్త్రీపురుషు లాకృతులలోను, మాటలలోను, ముఖములోను, కంఠధ్వనిలోను, శరీరాంగ నిర్మాణములోను భేదించుచున్నారు.

* * *

ప్రేమ, మనస్సంబంధమైన వాంఛగాను, దాంపత్యసమ్మేళనానవరత ప్రగాఢాభిలాషగాను చెన్నబడినది. భార్యాభర్త లొకరికొకరు ఐక్యమై పోవలెనని కోరుచుందురు. వారిర్వురేక రక్తజనితులమాడ్కి పరస్పరస్వల్ప వియోగభారమునకే మిగుల తాపమును జెందుదురు. వెండియు, వారిద్దఱు నొక్కటైనపుడు సంపూర్ణమానవవిగ్రహమగుచున్నారు. అటుల కానంతవఱకు భిన్నభిన్నములైన సగము మనుష్యులుగనే యుందురు. ఈ పైజెప్పబడిన దాంపత్యప్రేమ భార్యాభర్తల హృదయాంతరాళముల దాగుకొనియుండును. ఆప్రేమ మృత్యువనంతరముగూడ స్థిరముగానుండును.

* * *

ఇంద్రియసంబంధమైన మోహము స్వాభావిక మానవునియం దభివృద్ధి జెందెను. దంపత్సంబంధమై స్వచ్ఛందప్రణయము కామాది యరిషడ్వర్గము జయించిన పవిత్రమానవుని హృదంతక్షేత్రమందే యభివృద్ధిగాంచును. స్వాభావిక మనుష్యుడు మోహించును. తాను మోహించినవారితో బాహ్యసంబంధమును మాత్రమేకోరును. అందువలన నైహికములైన నైహికసౌఖ్యములు ప్రశస్తములుగావనుట సిద్ధము. ఇంక ప్రవిమలుడైన రెండవవాడు ప్రేమించినవారితో నాంతరంగిక సంబంధమును గోరును. సర్వప్రాణుల దేహపంజరాంతరములం దణగియున్న నాత్మ యొక్కడగుటచే నచ్చోటగూడ నట్టి సమ్మేళనా వాంఛగలుగుట స్వాభావికము. అట్టి పవిత్రప్రేమగల మానవుని జ్ఞానేంద్రియము లప్పుడు సంతృప్తిజెందును. ఆ సమయమందే యాత డేకపత్నితోనే జీవితాంతము వఱను సంతృప్తి జెందియుండును. అంతకంత కాతడు ప్రవిమలప్రణయముచే బ్రపంచాతీతు డగుచుండును. ఆతనికొక్క యేకీభావముతప్ప తది

తరభావముండదు. అందువలననే యాతఁ డున్మత్తుఁడగుచున్నాఁడు. అతని యున్మత్తత బాహ్యప్రపంచమునకేగాని పరమున కింతమాత్రమును పనికిరాదు. ఇందుమూలముననే దంపతుల పవిత్రప్రేమ మరణాంతరముగూడ వెంబడించి స్వర్గమున చిన్మయానందమిచ్చునని మహాత్ములు నుడివెదరు.

*  *  *

అర్ధద్వికసమ్మేళనమే యాధ్యాత్మిక సంయోగము. ఈసంయోగము భూలోకమందేగాక స్వర్గమునందుకూడ కలుగును. అందువల్ల స్వర్గమునందు పునస్సంధాన మనవసరము. వివాహముకూడ నక్కరలేదు.

*  *  *

ఒక లవలీమనోజ్ఞ కామినియగు కన్యకయెడల గాని, ధర్మపత్నియెడలగాని, కలుగుప్రేమ దంపత్పవిత్రప్రణయము. ఆ ప్రేమ యపవిత్రకామమునకు దూరస్థమై యుండవలెను. ఎవడైనను లలితమోహనమూర్తియైన కన్యకను గాని, సహధర్మచారిణిని గాని పొడగాంచినప్పుడు జితేంద్రియుడై యుండగలడా? లేక తల్లావణ్యామృతపాన పిపాసాతురుడై నప్పటికిని, సంభవించిన, సంతృప్తతృష్ణాతురుడు కాకుండపోవునా? ప్రతిమానవస్వాంతసాగరంబునను బొంగి పొరలుచున్న నింద్రియ సౌఖ్యార్థకామ సాంబంధిక తరంగ నిచయంబుల నెవ్వడయిన నడచి, వానిని బవిత్రప్రణయముగా మరల్చుకొనగలడా? దాంపత్యప్రణయము మును ముందు చక్షువులద్వారా భావనాకోశంబులోనికి బ్రవేశించినప్పు డెవ్వడైన నెదుటనున్న లలిత ప్రణయ ముఖారవిందగురందమును దనివితీఱ గ్రోలనివాడుండునా? వెంటనే నా సుందరవదనబింబము హృద్దర్పణంబున ప్రతిఫలించుచు జిరస్థాయము గాకుండపోవునా? దేవకన్యక లుబుసుపోక యియ్యదియే పావనప్రేమయని నుడువుదురు. అంతియ గాక యిది యన్నింటికంటె మధురతమమైనది. మఱియు నది దంపత్ప్రణయ సమ్మిళితమానసులైన భర్తలతో సమముగా బెంపొందును. వారిభార్యలతో మఱింత యపరిమితవేగముతో వృద్ధిఁజెందును. ఆలాటి భర్తలు, సౌందర్యలాలసినులైన నారీమణులు తమభావములనే దృఢముగా కలిగియున్నట్లు చూచియున్నప్పుడు సామాన్యమానవాతీతమైన శక్తి నేదేని గల్గియుందురా?

మృత్యువు పరస్పరానురాగముతో నొప్పుచున్న సతీపతులను విడదీయుటకు శక్తిమంతురాలేనా? అను ప్రశ్న ప్రతిమానవజాతికిని దోపకమానదు. దంపతులలో నేభాగస్థులైనను చనిపోయినపిదప ద్వితీయ వివాహమునకు గడంగుటయను విషయమును నంతకుబూర్వము ప్రథమభాగస్థుల యన్యోన్యానురాగబలిమిని బట్టియుండును. దంపతులు పరస్పరము పావనప్రణయబద్ధులై యున్నయెడల వారి నేమృత్యువును వేఱుపఱుపజాలదు. కారణ మిదివఱకు చెప్పినట్లు యిహలోకమునకాకపోయిన స్వర్గమునందైన వారు చిరతరానందము ననుభవించెదరు. చిరకాలము వారట్టే కలసి మెలసియుందురు.

*  *  *

సౌఖ్యముకొఱకే సౌఖ్య మనుభవింపవలెను. అదియే నిజమైన సౌఖ్యము. ఒకకోరికతో దానిని గోరకూడదు. దానియందే సమస్తమును నిబిడీకృతమై యున్నది.

కాని మానవజీవితములో నిహమున నెద్దానిని సుఖమని చెప్పదగునో సామాన్యముగా నెవ్వరికిని దరముకాదు.

దురంతకష్టములు సంభవించి వానిచే నంతఃపథమున కణగద్రొక్కబడి తిరుగ స్వస్థానమునకు జేరలేకపోయినను, సుఖము దుఃఖములో మునిగిపోదు. కాని ఖంచికొఱకు బాధలనుభవించు యువకులు కొందఱు సౌఖ్యసిద్ధాంతము తెలియక యెల్లప్పుడు మౌనవ్రతముదాల్చి యూరకుందురు.

*  *  *

సుఖము స్వాభావికముగా గోరదగినది. అది మనశక్తులను బలపఱచును. అంతయు బరమానంద మనుకొనునప్పుడు ఆసౌఖ్యము మనకు ప్రాణమగును. నిజమైనసుఖమే మానవునకు జీవనము.

సుఖము పవిత్రశక్తులపై నాధారపడియున్న యెడల ప్రతిమానవుడును నపరిమితమైన పవిత్రతను సంపాదించుటకు బ్రయత్నించవలెను. దాని యధికారమునకు మనము బద్ధులమై దాని శక్తిని భరింపవలెను.

* * *

మానవునిలో బుద్ధివిశేషము శ్రేష్ఠతమమైన నియమము. దానిశక్తులు మిక్కిలి బలసంపన్నములు. వాటి యాశయములుగూడ మిక్కిలి యుత్కృష్టములు. ధీశక్తులుగూడ మనము సాలోచనలో బెట్టిన మిగుల గొప్పవిగాను, నిరాఘాటముగాను ప్రవహించును. సౌఖ్యములో సంతోషము చెప్పవలవికాదు. ముఖ్యముగా సౌఖ్యాసౌఖ్యములు భావవిశేషములో నున్నవి.

ఆటుపిమ్మట, మానవప్రకృతికి తగిన న్యాయవిచారణ, స్థైర్యము మొదలగు పవిత్రభావపూరితములై నైతికజీవనము రంగమున బ్రవేశించును. నైతిక స్వభావము, దేహజనితములైన ప్రజ్ఞావిశేషములతోను, మనోద్రేకములతోను, ప్రేమానుబంధములతోను గూర్పబడియున్నది. మానవుని ప్రజ్ఞావిశేషము నీతిదాయకములైన యలవాటులపై నాధారపడియున్నది. ఆనీతిదాయకమైన యలవాట్లు హెచ్చరికచేత మంచివని ఋజువుపఱుపబడుచున్నవి. అందుచేత మానవ ప్రకృతికి నైతికస్వభావ మవసరము. కాని శేముషీపావనతా సౌఖ్యములు, శేముషికివలెనే ప్రత్యేకముగాను, స్వేచ్ఛగాను నున్నవి. ఈ పైజెప్పిన శక్తులవలన కలుగుఫలితమే సౌఖ్యము.

సుఖము భావనాశక్తికి తోడునీడ కాదు. ఆ రెంటికిని స్థూలపదార్థసంయోగము దుర్భేద్యముగా నెన్నడు నింకిపోని యింటనుండి యెన్నటుసాగిపోని జలప్రవాహమువలె నున్నది.

సన్యాసికి దేహారోగ్య దేహసౌఖ్యము లావశ్యకములు. కాని బాహ్యప్రయోజనము లపరిమితములుగా నుండకూడదు. అతిశయ మాతని యున్నతాశయముల నాదుకొనలేదు.

ప్రజ్ఞావిశేషమును వృద్ధిపఱచిన వారేల మిక్కిలి సుఖమనుభవింతురనుట కింకొకకారణముకలదు. అలాటివ్యక్తులకు నత్యద్భుతమనోనిగ్రహశక్తి సిద్ధించుటయే గాక వారి నిజప్రకృతియందు సంపూర్ణముగూడ సిద్ధించును.

సుఖము, ఆత్మకు సంపూర్ణాద్భుతత్వములో నొకవిధమైన వ్యాయామమైయున్నది. కాని మానవశరీరముతో దీనికెంతమాత్రమును సంబంధములేదు. ఎందువలన—సౌఖ్య మాత్మసంబంధమైన వ్యాయామమని చెప్పుటచేత.

నిజమైన దాంపత్యప్రేమ కలవారికి వారితోగూడ సౌఖ్య మభివృద్ధిబొందుచుండును. కాని యది లేనివారికి సౌఖ్యముకూడ కృశించుచుండును. భార్యాభర్త లిర్వురును సర్వవిధముల నేకాభిప్రాయులై యుండుటచే వారిసంసారము వృద్ధిబొందును. మిక్కిలి సౌఖ్యవంతులగుదురు. భార్యకు భర్తకంటె సౌందర్యవంతులెవ్వరును గానుపించరు. భర్తకుగూడ భార్యకంటె లావణ్యవతు లెచ్చటను గానుపించరు. అంతేకాదు, చరాచరజంతుజాలములో నెచ్చటను వారు తమకంటె సౌందర్యమును గానరు; వినరు; ముట్టరు. అప్పుడే వారిద్దఱికి సంసారమున బ్రతివిషయములోను, ప్రతి కార్యములోను సౌఖ్యానందములు కలుగును. జీవితకాలములో దంపతులు దానినే మనసారకోరుకొనవలెను. అట్టికార్యమునకు సంసిద్ధులైనవారే వివాహము చేసికొనవలెను. వారే యర్హులు. వారికే పరిణయమువలన ఆనందమును, పిమ్మట సంసారసుఖమును సిద్ధించును.

# నమ్మిన నమ్ముడు, లేకున్న లేదు.

ప్రపంచములో వారములో 600,000,000 గుండుసూదు లుపయోగింపబడుచున్నవి.

*   *   *

ఒక మైలు పొడవు రైలుమార్గము వేయుటకు 270 టన్నుల భారముగల యినుపపట్టా లవసరము.

*   *   *

ఆదియందు ఆస్ట్రియా దేశమే పోస్టు కార్డుల నుపయోగించినది.

*   *   *

ఒక్కొక్క నిప్పుకోడియు యేడాదికి 3 పౌనుల మృదువగు యీకలవంతున ఉత్పత్తి చేయుచుండును.

*   *   *

ఐర్లెండు చుట్టుగల సముద్రములో 710 అడుగులకు మించినలోతు యెచ్చటగాని లేదు.

*   *   *

ఒక్క లండను నగరమే యేడాదికి 4,00,000 టన్నుల మాంసము కబళించుచున్నది.

*   *   *

1175 సంవత్సరములో ఆదియందు ఫుట్‌బాల్ ఆట ఇంగ్లాండులో ఆడబడియెను.

*   *   *

సహారాయెడారిలో సగటున 30 అడుగులలోతువరకు యిసుక గలదు.

*   *   *

జట్టి మిడత తన పరిమాణమునకు రెండు వందలంతలు ఒక దూకులో దాటగలదు.

*   *   *

సాలిపురుగు దినమునకు తనకు యిరువదంతల ఆహారమును ఆరగించును.

*   *   *

ఐస్‌లెండ్‌లో తరుచు పురుషులు పురుషులనే ముద్దు పెట్టుకొందురు. పురుషుడు స్త్రీని ముద్దు పెట్టుకొనుట యాదేశమున అరుదు.

*   *   *

వర్షము పడుట యనునది యెట్టిదో యెరుగని ప్రదేశములు మెక్సికోదేశమందున్నవి.

గతనెల 2-వ తేదీ రాజపాళయ సమీపగ్రామమున నొకస్త్రీ నలుగురు స్త్రీశిశువులను కనెను. తల్లిపిల్లలు క్షేమముగనే యున్నారు.

*   *   *

ఈగ్రామమునందే మరియొక స్త్రీకి జనించిన ఆడపిల్లకు 7 అంగుళముల తోక కలదు.

*   *   *

## సవతుల పెండ్లి – మెడకు ఉరి

లక్నో వద్ద యస్. ఎన్. అవస్థీగారు మొన్ననే ద్వితీయ వివాహము చేసికొనిరి. ఆయన మొదటి భార్య 18 యేండ్ల యువతి. ఈ యవమానమును భరింపలేక, అవస్థీగారి అవస్థ భగవంతునకు వదలి, తన చీరపై కిరసిన్ పోసుకొని స్వయముగ మంట పెట్టుకొని మరణించెను. సవతిమాత్ర మామెను రక్షించుట కెంతో ప్రయత్నించెను గాని లాభము లేకపోయినది. ఇంక నామెతన మగనిశిక్షను తప్పించుటకైనను ప్రయత్నింపవలెను.

*   *   *

## ఎన్నికలలో హత్య

మధుర జిల్లాలోని కొంబై గ్రామమున సామి కన్ను గౌండర్ అనునొక భాగ్యవంతుని కొడుకు యూనియన్ బోర్డు ఎన్నికలను గూర్చిన కలహములందు నడిబజారులోనే పొడిచివేయబడెను. 'గోరాతీవన్' అనువాడొకడు డిందులకై అనుమానముమీద అరెస్టుచేయబడెను. పోలీసువారి సహాయముచే ఎన్నికలెట్లో జరిగిపోయినవిగాని, పొడిచివేయబడిన వాని ప్రాణములు గూడ వెంటనే పోయినవి. యూనియన్ బోర్డుయెన్నికలకే మానవుడు బలి; యింకకొంచెము పెద్ద యెన్నికలైనచో ఈశ్వరుడే బలి!!

# మజ్జిగ

ఇది 1 రూక్షమనియు, 2 అర్ధోద్ధృతస్నేహమనియు, 3 అనుద్ధృతస్నేహమనియు మూడువిధములు. (1) రూక్షమనగా వెన్న నిశ్శేషముగా దీసి చేయబడునది. అర్ధోద్ధృతస్నేహమున అర్ధము వెన్నదీయబడును. వెన్నదీయకుండునది అనుద్ధృతస్నేహము. మజ్జిగను సామాన్యులు మొదలుకొని మహారాజులవరకును సేవింతురు. దీనికి పాలను దోడుపెట్టి పెరుగుగామార్చి నీటిసాయమున చిలికి వెన్నదీయుట ముఖ్యపరిపాటి. యోగరత్నాకరగ్రంథమునుండి యిది యారువిధములని తెలియుచున్నది. 'తక్రాంతేనభోజనం' 'తక్రంశక్రస్య దుర్లభ' మ్మను వాక్యములచే తక్రరహితమైన భోజనము లేదనియు దాని శ్రేష్ఠతను గమనింపనివా రరుదనియు గ్రాహ్యమగుచున్నది. తక్రము (పాతికనీళ్లు గలసిన చల్ల) మధురామ్లరసముల నొప్పుచు కషాయమధుర రసముగలదిగా నుండును. ఉష్ణవీర్యము గలదై అత్యంత లఘుగుణవిశిష్టమగుటంజేసి అగ్నిదీప్తి గావించును. ఆమజ్వర విషశోఫ పాండురోగములయందు ప్రశస్తము. తక్రపానముచే నతిసార (డయేరియా) గ్రహణులు (మ్యూకో యెంటరిటిస్) కట్టుపడును. అరుచిగలవారికి హితము. ప్లీహ (స్ప్లీన్ ఎన్లార్జిమెంటు) గుల్మములను పోగొట్టును. వాంతుల నిలుపును. దప్పిని శాంతిమొనర్చును. తక్రము సూక్ష్మములగు స్రోతస్సులలో ప్రవేశించి శరీరమందు రక్తప్రసారమున కాటంకమగు దుష్టమేధస్సును (క్రొవ్వు) తొలగించి శరీరమునకు మంచివర్ణమును బలమును మనస్సంతుష్టిని ప్రసాదించును. మూలవ్యాధియందు దీనికి మించిన ఆహారము వేఱొద్దియు లేదు. అనేకులీవ్యాధిపీడితులు మజ్జిగవలన సౌఖ్యమునందుచున్నారు. భూమియందు మజ్జిగజల్లుచు వచ్చిన అందలి తృణోల్బణము నశించును. అట్టి ప్రభావముగల దీనికి మృదువులై మాంసప్రాయములుగానున్న అర్శోంకురముల బెకలించివైచుట మిక్కిలి సులభకృత్యము. మూత్రకృచ్ఛ్రమున (మూత్రము రాక బాధపడుట) మజ్జిగ నుపయోగించిన మూత్రాశయమును బరిశుద్ధత నొందించి మూత్రనాళముల సరళవిలసితములుగ జేసి అందువలని బాధను తొలగించును. తక్రము త్రిదోషహారముగ వక్కాణింపబడినది. అందలి మధురము పిత్తమును, మధురామ్లములు వాతమును, కషాయరస-ఉష్ణగుణ వికాసిగుణములు కఫమును పరిహరించును. పైని వివరించిన మూడువిధములగు తక్రములలో రూక్షము పిత్తప్రకోపజనకము. 'వృద్ధిస్సమానై స్సర్వేషా' మను న్యాయముచొప్పున దీనిని ఉష్ణకాలమందును రక్తపిత్తమునందును గాయములు తగిలినపుడును సర్వాంగతాపమూర్ఛాభ్రమలు కలిగినపుడును ప్రయోగింపజనదు. అర్ధోద్ధృతము సమానగుణముల గలిగియుండును. అనుద్ధృతస్నేహము కొంతమట్టుకు మలబంధకారి, అయినను హృదయమునకు మేలుజేయును. అధికఘృతపానమువలని రోగముల దగ్గింప రూక్షము అపేక్షణీయము. అజీర్ణరోగులు నీటిమజ్జిగను పైకొనుచువచ్చిన ఆమాశయమందలి జఠరరసమును బెంపొందించి ఆకలిని బుట్టించి నోట నీరూరుటను మాన్పును. ఆమాశయము జబ్బులకై ఇక్కాలపు నవనాగరికులు సేవించు 'పెప్సిన్ లిక్విడ్, టెకాడాయిస్టు'లకంటె మజ్జిగ అనేకరెట్లు గుణకారి. పీనస శ్వాసకాస రోగములయందు కాగినచల్ల నుపయోగింపవలయును. మజ్జిగయందు పిత్తప్రకోపమున శర్కరజేర్చియు, వాతప్రకోపమున సైంధవలవణము గల్పియు, కఫప్రకోపమున త్రికటు (శొంఠి, పిప్పళ్ళు, మిరియములు) సంయోగము సంధించియు నియ్యవలయును. కలరాయందు నిమ్మపులుసును లవణమును జేర్చిన మజ్జిగ అనుపానము మిక్కిలి మంచిది. మజ్జిగ తేట మఱింత లఘుతరమైనదిగ నెన్నబడుచున్నది.

# శాంతా-సుందరులు

యర్రగుంట్ల వైద్యనాథంగారు

౧

శాంత:—నీవుచేసినది తప్పుగాదు. నేనుచేసినదే తప్పు. అందుకు ప్రాయశ్చిత్తము నాకు గావలసియున్నది. నేననుభవింపకతప్పదు. నీదారిని నీవుపొమ్ము. నాకై నీవేమియు చింతింపకుము. నీకు నేను భారముగాతోచిన నాతోనీకు చెలిమియేల? నీధనము నాకేల? నేటినుండియు నా విషయమై తలపకుము.

సుంద:—శాంతా! ఇది నీకున్యాయమా? మనమిద్దరము కలసిమెలసి 5 వత్సరములుంటిమి. నీపూర్వప్రస్థితి నాకు తెలియకున్నను నావద్దకు వచ్చినప్పటినుండియు నీవు గౌరవముగా బ్రతుకుచున్నావు. నేటిపరిస్థితులబట్టి మనమిద్దరము ఎడబాయవలసియున్నది. కావున నీజీవనోపాయమునకు నేనిచ్చు 2 వేలరూపాయలను గైకొని సుఖింపుము.

శాంత:—అధికముగా నాతో మాట్లాడవలదు. నీసొమ్ము నాకనవసరము. నీయిష్టము వచ్చినట్లు నీవుచేసికొనుము.

సుంద:—అట్లుగాదు. శాంతా; నేచెప్పినది నీవు గ్రహించలేక పోయితివి.

శాంత:— నేనంతయు గ్రహించితిని. నేడు నీవు వివాహము చేసికొని నాసంబంధమును వీడనున్నావు. ఏల? నేను కులహీననని కదా? నాకులహీనతకు కారకుడైన నీవు, నన్ను నీకు తగినదానను కానను కొన్నప్పుడు నేనింక చేయునదేమి? నాత్రోవ నేను చూచుకొనవలెను. అది ప్రపంచధర్మము?

సుంద:—ప్రియశాంతా! నేనెప్పటివలెనే నిన్ను ప్రేమించుచున్నాను. అందుకు సాక్షిగా నన్నేమిచేయుమనిన అది చేసెదను. నేను నా స్వదేశమునకు పోవునప్పుడు నిన్ను వెంటగొనిపోయిన మనకిద్దరకును సౌఖ్యముండదని నేను తలచుచున్నాను. నన్నేమి చేయుమందువో చెప్పుము.

శాంత:——నన్ను విడచి నావిషయమై యేమియు తలపక శాంతముగా తమ స్వదేశమునకు పొమ్మందును.

సుంద:— నాపై అంతకోపమేల?

శాంత:—నీపై యేమియు కోపములేదు. నేను చేసిన తప్పిదములకు నేనే పశ్చాత్తాపపడుచున్నాను.

సుంద:—నీవుచేసిన తప్పిదములేమియులేవు.

శాంత:——దివ్యమైనటువంటి మర్యాదగల సంసారులయింట బుట్టి నాతల్లిదండ్రులు నాసుఖమును గోరుచునన్ను తగినవరునకిచ్చివివాహము చేయగ నాదురదృష్టమువలన భర్తకు రోగము ప్రాప్తించెను. అప్పుడు మాకు తగినఆదాయము లేకపోవుటచే బీదవారమని మమ్ములను పరులనుకొనుచుండెడివారు. సంపదలు లోపమైనను సౌఖ్యమునకు లోపములేకుండెను. కలిగినదితిని బంధుమిత్రులతోను, యిరుగుపొరుగు వారితోను, హాయిగ కాలక్షేపము చేయుచుంటిని. దుర్మార్గుడైన మీసేవకుడు మీప్రోత్సాహమువలననో, నాగ్రహదశవలననో నాపెనిమిటితో స్నేహము చేసి, ఆయనకు మీవద్ద తలకుమించిన ఉద్యోగము నిప్పించి నాయుం

దఱ మిమ్ములను ఎప్పుడు పొగడుచు నాకు అప్పుడప్పుడు కానుక లిచ్చుచు నాకు ధనాశను గల్పించి నాభర్త యింటలేనిసమయమున మిమ్మును నాయింటకు పంపెను. మాకు ఉపకారులైన మీకు నేను తగినమర్యాదను చేసితిని. మీరు అటుల 3,4 పర్యాయములువచ్చి నేను నిరాకరించలేనటువంటి సమయము కనిపెట్టి నన్ను మీరు వశ్యురాలనుగా చేసికొంటిరి. హా! ఆదరిద్రదేవత అప్పుడెచ్చటకుపోయెనో కదా! నేను మరచి సంపదల కాశపడి మీసంతోషమునకై మీతోడ దుష్ప్రవర్తన చేయనియ్యకొంటిని. పిమ్మట 2నెలలు గడచినతర్వాత పరులు మనలను అనుమానించుచున్నారని తోచి ఎల్లకాలము సిరిసంపదలు స్థిరములని మీరు చెప్పగ నాలేమికి భయపడి, లజ్జాభిమానములను విడనాడి, అగ్నిసాక్షిగా పెండ్లాడినభర్తను నిరాకరించి బంధుమిత్రులను మఱచి మీగృహమును చేరితిని. నాడు మొదలు నేటివఱకు సౌఖ్యమన నెట్టిదియో నేనెఱుగను.

సుంద:—శాంతా! ఏమి! ఈ 5 సంవత్సరములు నీకు సౌఖ్యముగ లేకుండెనా? నీకు కావలసినంతమంది నౌకరులను పెట్టితిని. నీవు కోరినవెల్ల నొసంగుచుంటిని. ఇంట నొకపనియైనను నీవు స్వయముగా చేయ నవసరము లేకుండెడిది. ఇంతకన్న సౌఖ్య మననెట్టిది?

శాంత:—నన్ను చెప్పనిండు; సౌఖ్యమననెట్టిదో చెప్పెదను. ఈ 5 సంవత్సరములు నాకుసౌఖ్యమనునదిలేదు. బంధుమిత్రులు దూరగమైరి. నన్ను మనసార ప్రేమించిననాభర్త నాకొఱకై యున్మాదుడాయెను. నేను తిరిగిపోవుదమన్న లోకులుదూషింతురు. నాభర్త నన్ను నిరాకరించునను భయముచే నేనచ్చటికి పోజాలకుంటిని. కాలు జారినవెనుక చేయునదేమియు లేదని వూరకుంటిని. నేను దుష్ప్రవర్తకురాలనై మీవద్దకు వచ్చుటచే నన్నుచూచి నాకేరోతపుట్టినది. అందువలన నేనుబయటకు పోవుటకు భీతిల్లుచుంటిని. లజ్జచే నేనెవరితోడను పరిచయము చేసికొనుటకు సాహసించకుంటిని. మీరింతఉద్యోగము చేయుచున్నను నేనుమాత్రము కులటనే. అన్నిఆశలు దూరమైనతరువాత నాకు తప్పని సరిగా యిష్టమున్నను లేకున్నను మీరుచెప్పినట్లే ప్రవర్తింపవలసివచ్చెను. మీహోదాకు లోపమనియు, నాసౌఖ్యమునకును సౌందర్యమునకును భంగమనియు లేనిపోని దురభ్యాసములు నాకు నేర్పిరి. ఎన్నడుఎరుగని కాలిజోళ్ళు కాళ్ళకు తొడుగుట నాకు నేర్పితిరి. వాసననూనెతప్ప వేఱునూనెవ్రాయ మరచితిని. పలచనిబట్టల నాజూకు బలిసి ముతుకబట్టలను వదలితిని. సబ్బులేకుండా స్నానము చేసినచో నేదో పొరబడినట్లగుచున్నది. ఇటువంటి వెన్నియో దురభ్యాసములకు నన్ను బానిసగా చేసి నన్ను పూర్తిగా మునుపటిస్థితినుండి మార్చివేసితిరి. నాకు ఇవన్నియు అనవసరమని తోచినను నేను మీయధీనురాలనై యుంటచేతను, యీఅభ్యాసములయెడ నాకిష్టములేకున్నను మీహోదాకు లోపమగునేమోయని నేను వానిని యభ్యసించితిని. నేడు మీమర్యాదకును నాస్థితికిని సంబంధము లేనప్పుడు నేనెవరిచెంతకుబోయినను నాఅభ్యాసములువారికి వింతగా కనబడి వారు నన్నుచూచి పరిహసింతురు. నేనెవరిచెంతకు నిప్పుడుపోవుదును? ఎట్లుబ్రతుకుదును? సాధారణమయిన యింటిపనులను కూడా సోమరినై పరిచారికలచే చేయించితిని. ఇప్పుడాపనులను చేయుట మఱచితిని? నేడు నేను పరిచారికగనుందునన్న నన్నెవరుంచుకొందురు? కడుపునపుట్టిన బిడ్డలున్నను

నన్నెప్పుడైననుసుఖపెట్టెదరేమో అనుకొనుటకైనను వీలులేనట్లుగా నీసుఖభోగములకై గొడ్డురాలినిగ నుండుటకై నాకొఱకై వందల కొలదిరూప్యములను ఖర్చుపెట్టి నన్ను భోగపుదానివలె తయారుచేసితివి. నావంటి సంసారిని నీసంతోషమునకై నీచమయినటువంటి భోగముదానివలె చేసి నేడు విడువనున్నావు. నా సౌఖ్యమునకై నీవాసొమ్మునిచ్చెదననుచున్నావు. అల్లెన్నటికిని కాగు. ఆసొమ్మును నీవు నాకు లంచమిచ్చుచున్నావు. నీరహస్యము లితరులకు చెప్పవద్దనియు, నీవు నాకు చేసిన ఘోరయన్యాయము నితరులకు తెలియజేయవలదనియు నాకొలంచము నిచ్చుచున్నావు. కాని దానికి నేను నిన్నెప్పుడును నిందింపను; పొమ్ము.

సుంద:—ఆహా! ఆడవారిమనస్సును గనుగొనుట మహాకష్టము. ఇన్నిసంవత్సరములు సంతోషముగ భోగ మనుభవించుచున్నట్లు గన్పడిన శాంత నేడు దుఃఖముతప్ప వేరు తానెరుగనని చెప్పుచున్నది. ఎంతటిమాయ? ఏదినిజము?

శాంత:—కాలపరిస్థితులబట్టి నీవు నన్నుభార్యవలె చూచుచు ప్రవర్తించునప్పుడు నేనును నీధనమునే తినుచుండుటచే నీభార్యవలెనే యుంటినిగాని దైవసాక్షిగా పెండ్లాడినభర్తను నీకొఱకై వీడుటచే నతడున్మాదియై తిరుగుచున్నాడని నేనెరిగియు, నేను వానిసంసారమును నాశనము చేసిన దాననని నామనఃపూర్వకముగా నాకు తోచినప్పుడు నాకు శాంతియెక్కడిది? శాంతి లేక సౌఖ్యమెందయినను గలదా? అట్టిపాపమునకై తగినప్రాయశ్చిత్తము నే ననుభవింపవలసి యున్నదికదా? నీవు నన్ను త్వరగా విడచిపొమ్ము. నేను నా ప్రాయశ్చిత్త మనుభవించెదను.

సుంద:—ఇన్ని నాళ్ళనుండియు నీకు శాంతి లేకుండుటచే నీకు తగిన ప్రాయశ్చితమైనది కదా? ఇంక నేమి అభవించెదవు?

శాంత:—ప్రాయశ్చితమన్న అదికాదు. మనస్సచేతను, మాటలచేతను చేష్టలచేతను చేసిన పనికై వగచి కృతార్థురాల నగుటయే.

సుంద:—నీకోరికయేమి ?

శాంత:—నన్నుపెండ్లాడిన నాభర్తకు గల పిచ్చిని పోగొట్టి యతనికి నాపైనగల మోహమును వదలించి వానిమనస్సునకు శాంతినిచ్చుటయే.

సుందర:—ఇంతమాత్రమునకై నీకు విచారమేల? నీభర్తను నీకు తెచ్చి యొప్పగించెదను. మీరిద్దరును సుఖముగా జీవించుటకై 3 వేల రూపాయల నిచ్చెదను.

శాంత:—ధనమే సౌఖ్యమైన నాకు కావలయునంత ధనముండియు నీఅసౌఖ్యమేలవచ్చెను? ధనమూలమున నాభర్త నేనుచేసినపాపమును మఱచునా? నీప్రయత్నములవలన నాభర్త నన్నిప్పుడు అంగీకరించినను, నీవలెనే అవసరము గడచినపిదప నిరాకరించును. నన్ను ఆతడు మనసార ప్రేమించవలెను. ఆప్రేమకు తగినదానినిగ నగుటకు సొమ్ము లవసరము. వానిప్రస్తుతస్థితికి నాస్థితి తగియుండవలెను. వానికినాపై జాలిపుట్టవలెను. తనంతట తాను నాస్థితినిజూచి జాలిపొంది, నన్నుక్షమించి మనఃపూర్వకముగా నన్ను తనచెంత జేర్చుకొనవలయును. నీవు నాకీయజూపుధనమును పడుపువృత్తితో కులటనై కొద్దికాలములో సంపాదించుకొనగలను. కాని నాకు కావలసిన సౌందర్యము పిచ్చివారిని ఆకర్షించునట్లుండవలయును.

శాంత, వెంటనే కాలిజోళ్ళనువిడిచి కాషాయగుడ్డలనుకట్టికొని, జడనువిప్పి వెంట్రుకలను ముడివేసికొని సుందరునివైపు తిరిగియైననుచూడక

పోయెను. చీకటిరాత్రి జడివానకురియుచుండెను. సుందరునిగుండెలు కరగిపోయెను. అప్పుడతడు "వెలుతురులోదప్ప పదములు కదల్పలేని ఆమె ఆచీకటియందు ఎటకుపోవుచున్నదో! ప్రాణత్యాగముగావించుకొను నేమోగదా? ఆపాపము నాకు చుట్టుకొనును. ఎట్లైననుసరే. వివాహోద్దేశము మాని నేనీమెతోడనే జీవనముగడపెదను." అని నిశ్చయించుకొనెను. శాంత సౌందర్యరాశి; గుణవతి. ఆమెత్యాగము, ఆమెపలుకులు ఆమెగుణము నకు వన్నెదెచ్చినవి. ఆకాషాయవస్త్రములే ఆమె సౌందర్యమును హెచ్చుజేసెను. ఆకొండపోడుల పై నాచిన్నపాకలో నామెను మొట్టమొదట నతడు చూచి "శాంత వనదేవతయేమో" యని భ్రమించెను. నేడు శాంత కాషాయాంబరముతో తనయింటినివిడచిపోవుటచూచి లక్ష్మి తన యింటి నుండి నడచిపోవుచున్నదేమోయని యతఁడు దలచి ఆమెను వెంబడించెను.

౨

శాంతవూరువిడచెను. సుందరుడు ఆమెవెనుక నే పోవుచుండెను. అంధకారము. మానవసంచారములేకుండెను. మార్గము కూడా కనబడకుండెను. గ్రామము దాటినపిదప శివాలయమొకటికలదు. అచ్చటికి వచ్చునప్పటికిసుందరుడు ధైర్యము తెచ్చుకొని శాంత చేతులను పట్టుకొని 'ప్రియశాంతా! నీవులేనిది నే బ్రతుకజాలను. నన్ను విడచిపోకుము. దయచేసి వానలో తడియక నీశివాలయములోనికి రమ్ము. నాకోరికను మన్నింపుము.

శాంత:—ఆలాగే; శివాలయములోనికి వచ్చెదను.

వారిద్దరు ఆలయములోనికి బోయిరి. తలుపులు వేసియుండెను. అందెవ్వరును లేరు. వారిరువురు ఒక అరుగుపై నిలుచుండిరి.

"నన్ను ధన్యురాలినిగ చేయగోరిన నన్ను విడువుము. నాదారిని నేను వెళ్లెదను. నాకు అడ్డుపడకుము.

సుందరుడు:—శాంతా! నన్ను క్షమింపుము. నీప్రేమలేనిదే నేను మెలగలేను. నీహృదయము కనుగొనుటకై నిన్నువిడచెద నంటినిగాని నా ప్రాణసమానముగా చూచుకొనుచున్న నిన్ను విడచి నిజముగా ఒక్కనిమిషమైనను నేను జీవించగలనా,రమ్ము; తిరిగియింటకిపోవుదము. ఈకారు చీకటిలో యెంతకాల ముందుము?

శాంత:— నేటినుండియు నిన్ను నాధా యని పిలువలేనందుకు మన్నింపుము. నన్ను భోగభాగ్యము లననేమో తెలిసికొనజేసి పూర్తిగా అనుభవించునట్లు జేసినందుకు నేనెంతయో సంతోషించితిని. ఇప్పుడీ సంపదలపైని నాకు విరక్తి పుట్టినది. అందుచే నేను తిరిగి యింటికి రాజాలను. నాదారిని నేబోయి నాకు నిజమైన ఆనందము యెందు గలదో అచ్చటకు బోయెదను. ఎట్లు బోయెదనో యెచ్చటకు బోయెదనో నాకే తెలియదు.

సుంద:—నిన్ను వదలి నేనుండజాలను గాన నీవెంటనే వచ్చెదను. అందులకు సమ్మతించెదవా! ఈరాత్రి యిచ్చట ఆగిన నేనింటికిబోయి నీతోవచ్చుటకు సంసిద్ధుడనై వచ్చెదను.

శాంత:—నీవు నావెంటవచ్చిన రావచ్చును గాని నీయనుజ్ఞకు నేను లోనై యుండను. మనకిద్దరకును ఒండొరులపైని సోదర సోదరీప్రేమయే గాని కామవాంఛలేమియు నుండగూడదు. అట్లయినరమ్ము.

సుంద:—నీవెట్లన్న అట్లేచేసెదను. నీవు నాకెల్లప్పుడును కనబడుచుండుటయే నాకోరిక.

సుందరు డింటికిబోయి కావలసిన ధనమును తీసుకొని నౌఖరులకు యిల్లు నప్పగించి శివాలయమునకు తిరిగి వచ్చెను. పరులుగాంచిన స్త్రీలోలుడని పరిహసింతురేమో యని తానుగూడ సన్యాసివలె వేషధారి యయ్యెను.

3

సంసారముపైన విరక్తిజెందిన శాంతయు వేషధారియైన సన్యాసియు నడచి, నడచి వారంరోజులైనతర్వాత గోదావరియొడ్డున శిరివాక అనుగ్రామము చేరిరి. శాంత స్వగ్రామము అదియే. ఆమె పెనిమిటి నివసించు స్థలమదియే. శాంత కొండరెడ్డి లేక పాండవరెడ్డి అను జాతికి చేరినది. ఆమెకు 16 ఏట వివాహమయ్యెను. ఆమెకు యిష్టమయిన వరునే పెండ్లాడెను. రెడ్లు సాధారణముగా కొండలపైగల అడవులలోని చెట్లను నరికి అందు జొన్నలు, చామలు, మొదలైన వానిని పండించి తరువాత మఱియొకస్థలమున వ్యవసాయము చేయుదురు. వారిలో స్త్రీపురుషాదు లందఱు కష్టపడి తమజీవనోపాధిని గడుపుకొందురు. వారాయా కాలములలో దొరికెడి ఆకులు దుంపలు గింజలు కాయలు మొదలైన వానిని భుజించుచు తమ జీవయాత్రను సాగించుచుందురు. మఱియు, లేత వెదురును ముక్కలుగ నఱికి, దానిని వండుకొని తిందురు. చింతపండు చింతగింజలు మామిడి కాయలు పండ్లు మొదలైనవానిని తిందురు. వారిలో ధనికులు బీదలు అనువత్యాసమే లేదు. అట్టి జాతికి జెందినవారు చిన్నప్పటి నుండియు కొండల వెంట పశువులను మేపుచుదురు. తానును అచ్చటచ్చటగల దుంపలు మొదలైన వానిని త్రవ్వుచు తినుచుండెడిది. ఆమె పుష్టివంతమగు శరీరము గలది. ఆమె భర్తతో 2 సంవత్సరములు కాపురము చేసెను. ఆకాలమున ఆమె భర్తయగు కృష్ణునికి ఇన్ఫ్లుయంజా జ్వరము వచ్చి ఎడమకాలు చచ్చుపడిపోయెను. నాటినుండియు ఆమె తన భర్తపనులను గూడా తానే చేయవలసివచ్చెను. ఇట్లు 2 సంవత్సగములు గడచెను. అప్పుడు ఆమెకు 20 సంవత్సరములవయస్సువచ్చెను. ఒక నాటియుదయమున నామె నాయూరికి కొలదిదూరమున నొకచోట పనిచేయుచుండిన తనభర్తకు భోజనముగొంపోయి తిరిగి వచ్చుచుండెను. అప్పుడు ప్రొద్దున 10 గంటల సమయమాయెను. అప్పుడు మార్గమధ్యమున వర్షము ప్రారంభించెను. తత్సమీపమున నచ్చటచ్చట కొన్నిగుడిసె లుండెను. ఆమె సమీపమునగల యొక గుడిసెలోనికివచ్చెను. అయ్యది నిర్జనప్రదేశము. ఆగుడిసెకుముందు ఒకగుర్రము కట్టబడియుండెను. ఆప్రాంతమున సాధారణముగ గుర్రములుండుట యరుదు. ఆమె యాగుడిసెలోనికి వెళ్ళిన తరువాత వర్షము హెచ్చెను. కొంతసేపైనతర్వాత యాగుడిసెవంకకొకవ్యక్తి పరుగిడివచ్చుచుండెను. వానినిజూడగనే శాంత యాగుడిసెవెనుకకువెళ్ళి చూరుక్రిందనిలచెను. అతడు 30 సంవత్సరముల వయసుకలయువకుడు. అతడు సర్వేఉద్యోగి. కాకి బట్టలనుధరించి, తలకు టోపీని పెట్టుకొనియుండెను, వర్షమునకు తడియకుండుటకై యాతడు వానకోటును ధరించియుండెను. అతడు శాంతను జూడకయే గుర్రమువద్దకుపోయి దానిని యాగుడిసెలోనికి గొంపోయి కళ్లెమును తలిగించి జీనువేసెను. పిదప నావానలోనే దానిపైకెక్కి పయనమైపోవుటకు సంసిద్ధుడై తనకొఱకై బయట వేచియుండినతనసేవకులకొఱకై యటునిటు చూచెను. అప్పుడు అతనికి శాంత కనుపించెను. ఆఉద్యోగియేసుందరుడు. ఆనిర్జనప్రదేశమున నాచెట్లమధ్యను అట్టివర్షములో నాయువతిని చూచి యతడు యాశ్చర్యపడెను, పిమ్మటసాదరముతోడ ఆమెనుఆగుడిసెలోనికిరమ్మనెను. ఆమెయునూతన పురుషునిపిలుపుకు భయపడిపారిపోయెను. సుందరుని మరింతభ్రమింపజేసెను. అతడు ముగ్ధుడై ఆమెతోగూడవెడలి శిరివాకయందే తన నౌకరులతోడ మకాముచేసెను. కొలదికాలములోగ నతడు ఎట్లో శాంతభర్తతోడ పరిచయమొనర్చుకొని యతనికి సర్కారుఉద్యోగము నిప్పించెను. పిమ్మట నతడచ్చట నష్టకష్టములకు లోనై యొకనెలరోజులవఱకుండి శాంత యొక్క మనస్సును తనవంకకు మరల్పగలిగెను.

ఆశిరివాకగ్రామమున నేగుడిసెవద్ద తాను పూర్వము శాంతనుచూచెనో నేడును అతడు శాంతను వెంబడించి యచ్చటికే వచ్చెను.

సుంద:—శాంతా! యిచ్చటనే కదా మనము ప్రథమమున ఒకరినొకరిని చూచుకొంటిమి.

శాంత:—అవును; అప్పుడు నాపై నీకు యిచ్చటనే మోహము ప్రారంభమైనది. నేడు మరల యిచ్చటనే అంతమగుచున్నది.

సుందరుడు:—ఈస్థలమహిమ యేమోగాని యిచ్చటికి వచ్చినప్పటికి నీపై నాకుగల ప్రేమ ప్రథమముకంటె ద్విగుణీకృత మగుచున్నది. అది అట్లుండనిమ్ము. నాకు చాలా ఆకలి అగుచున్నది. ఇచ్చట డబ్బునిచ్చినను ఏమియు దొరకదుకదా? మనమిప్పు డేమిచేయుదము?

శాంత:—నేను దేనినైనను తిని యిచ్చటనే నివసింపగలను. నాతిండికి డబ్బు అనవసరము. నీవు ఇట్టికష్టములకు నోర్వలేవు. దయచేసి నీస్వస్థలమునకు బొమ్ము.

సుంద:—అట్లనకుము. ఎన్నికష్టములకైనను ఓర్చెదను. నన్నేమి చేయుమనెదవో చెప్పుము. నీకు నేనన్నివిధముల తోడ్పడెదను.

శాంత:—అట్లేమియు వలదు. నీవీగ్రామమునకు పోయి అందు సన్యాసివై యుండుము. నేను నాపనిని నెరవేర్చుకొందును. నాభర్త నన్నంగీకరించినయెడల నప్పుడునీకుమీగ్రామమునకు పోవ నిచ్చగలుగువఱకు నేను నాకు కలిగిన దానిలో నీకును పెట్టుచుందును. అట్లుండుటకు నీకుకష్టమనితోచినచో నీవుమరలిపోవచ్చును. మనకిరువురి కేదైనసంబంధమున్నట్లు గ్రామస్థులకు తెలిసిన మనకిద్దఱకు ప్రాణభయమే.

సుందరుడు:—నేను ప్రతిదినము నిన్నెచ్చట చూడగలను?

శాంత:—నేను నీతో నిర్భయముగా మాట్లాడువఱకు నీవు నన్నుగూర్చి తలపకూడదు.

౪

౫ సంవత్సరములకు శాంత పూర్తిగా మారిపోయినది. ఆమె కొక నూత్నసౌందర్యశోభ యొనగూడెను. ఆమె కొండరెడ్లజాతివారివలె చిన్న గుడ్డలనుగాక మంచిచీరెలను ధరించియుండుట చేత నామెను అచ్చటివారు పోల్చలేకపోయిరి. ఆమె తనభర్తయుండెడి స్థలములన్నియు వెదకుచుండెను. అప్పటికి మధ్యాహ్నమాయెను. ఎండ తీక్ష్ణముగనుండెను. అట్టియెడ నామెయున్నట్లుండి యొకగుడిసెలో గూర్చుండి పిట్టలను ద్రోలుచుండెడి తనభర్తను చూచి మెల్లగ నాగుడిసెవద్దకు వెళ్లెను. అట్లు వెళ్లి అతనిని చూచినమస్కరించెను.

కృ:—ఎవరు నీవు?

శాంత:—నాదిపరదేశము. ఈగ్రామము పేరేమో చెప్పెదరా?

కృ:—శిరివాక; నీకేమి కావలయును?

శాంత:—నాకేమియు అక్కరలేదు. నేను తపముచేసుకొనుటకు యిచ్చటకు వచ్చితిని.

కృ:—తపము చేసుకొనుటకు గ్రామము లెందుకు?

శాంత:—తిండికొఱకు! తిండి లేనిచో బ్రతుకగలనా?

కృ:—ఊరక ఎవరు తిండిపెట్టెదరు?

శాంత:—కావలసినయెడల నేను ఇంటిపనులను కూడా చేయుదును. (అని అచ్చట చతికిల పడెను.)

కృష్ణునకు ఆమెపై జాలి కలిగెను. అప్పుడామెతో 'నిన్ను ఎచ్చటనో జూచినట్లున్నది' యనెను.

శాంత:—అదియేమోగాని కొంచెము ఆకలి అగుచున్నది. భోజనము పెట్టిన సంతోషించెదను.

కృష్ణుడు తనమధ్యాహ్నభోజనమునకై వుంచుకొనిన అన్నమును ఆమెకుపెట్టెను. శాంత భుజించి 'ప్రభూ మీయౌదార్యమునకు నేను వివశనైతిని. నన్ను రక్షింపుము. నాకు ప్రతిరోజును ఒక

పూట భోజనముపెట్టిన నేను మీదాసిగానుండి యింటిపనులన్నియు జేయుచుందును. మీరుతప్ప నాకు మరెవ్వరును దిక్కులేరు.

కృ:—ఊరిలోనికిపోయిన చాలామంది భోజనము పెట్టెదరు.

శాంత:—అదిసరి; కాని తమకుపిల్లలెంత మంది?

కృ:—ఒక్కడు.

శాంతకు ఆశ్చర్యమాయెను. కృష్ణుడు పిచ్చివానివలె లేడు. పిల్లడుకూడా కలడనుచున్నాడు. మరలవివాహ మాడెనుకాబోలు?

శాం:—మీ భార్యకు నేను సహాయకురాలనుగా నుందును.

కృ:—క్షమింపుము; ఆడువారన్న నాకు అసహ్యము. ఇప్పుడింటనున్న భార్యవద్దనుండుట కిష్టములేకయే నేనెప్పుడు ఆమెనుండి దూరముగా నుండుటకై పగలంతయు నెచ్చటనో తిరుగుచు, విధిలేక రాత్రి యిల్లు చేరుదును.

శాం:—ఆడువారన్న నంతటియసహ్యమేల?

కృ:—వారు కపటులు, వారిహృదయములను కనుగొనుట కష్టము. వారు పైకిచెప్పెడి మాట యొకటి వారి మనస్సునం దింకొకటిగ, నుండును.

శాం:—అందరు ఆడువారు నట్లేయుందురా?

కృ:—అట్లుందురనియే నాయుద్దేశము.

శాం:—ఎందరి ఆడువారి ననుభవము మీకుగలదో చెప్పుడు.

కృ:—నాకుపూర్వము ఒక భార్యయుండెను. ఆమె నన్ను చాలాప్రేమించినట్లుండి ఒకనాడు నాకు తెలియకుండ మరియొకనితో లేచిపోయెను. ఆమె నన్ను ప్రాణసమానునిగ జూచుకొనుచుండెడిది. నేనును ఆమె నట్లే చూచుకొనుచుంటిని. ఆమె వెడలిపోయినవెనుక ఆమెపైగలప్రేమచేపాశాబంధమును త్రెంపలేక సర్వదాయామె నే స్మరించుచు పిచ్చెత్తినవాని వలె తిరుగుచుంటిని. అంతట యూరివారందరును ఆమెకు నీపైలేనిప్రేమ నీకుఆమెపైనేల? అనిరి. దానితో నే నామె విషయమును మరచితిని. మరల వివాహముచేసికొంటిని. ఒక కొమారుడుకూడా పుట్టెను. కాని ఆమె నాకు చేసినద్రోహమును తలచుకొనినచో నిప్పటికిని మతి స్థిమితము లేకుండును.

శాం:—అయ్యా; నిజమే. ఆమె నీకు మిగుల ద్రోహమొనర్చెను. అది నేను కాదనను. కాని యిప్పుడామెయే వచ్చి మీశరణు జొచ్చిన మీకు ఆమెపైనగల కోపముపోవునా? ఆమెను క్షమించెదరా?

కృ:—ఆమె అద్భుతమైన స్త్రీ. నాపనిపాటలలో, చాలా తోడుపడుచుండెడిది. ఆమె నన్ను విడనాడి పోయినతరువాత మాయిద్దఱకు గల ఋణసంబంధము తీరినదని యూరకుంటిని, ఆమె వెడలిపోయిన నాటినుండియు నాకు జరుగుబాటు బాగుగ నేయగుచున్నది. అందుచే ఆమె మఱియొక పెనిమిటిని చూచుకొనిన నేను మఱియొకభార్యను చూచుకొన్నవాడనైతిని. ఇప్పుడెవరుఎవరిని క్షమించుట?

శాం:—మీతొలిభార్యవచ్చి మరల మీచెంతకు వచ్చి మిమ్ములనుప్రార్థించినచో నామెను స్వీకరింతురా?

కృ:—అట్లు స్వీకరింపను.

శా:—ఏల?

కృ:—నాకుభార్య అనవసరము. ఇప్పుడున్న భార్య కాలకర్మముబట్టి కుదిరినదిగాని నాకు సంసారముపైన మోహమే పోయినది.

శా:—మీతొలిభార్యను చూడవలెనని మీకున్నదా?

కృ:—నాకు ఎవరినిచూచుట కిష్టములేదు.

శా:—నన్నుకూడానా?

కృ.—అవును, నీవుకూడా యిచ్చటనుండి ఎంత

వేగముగ పోవుదువో అంతమంచిది.

శా:—అయ్యా! మీదీర్ఘబుద్ధికి నానమస్కారములు. నేను మీభార్యను చూచి వచ్చితిని. ఆమె మీకై పరితపించుచున్నది. మీరు రమ్మనిన యిచ్చటకు వచ్చును. మీసేవకురాలు శాంతి మీక్షమాపణకోరుటకై యిచ్చటకురానున్నది.

కృ:—ఆమెను క్షమించితినని చెప్పుము. ఇచ్చటకు ఆమెవచ్చిన నాకు విచారమేగాని సంతోషములేదు. కావున నన్నామె సంతోషబెట్టగోరినచో నిచ్చటకు రావలదనుము. ఆమె సౌఖ్యముగా నుండుటయే నాకోరిక యనుము. నేను సుఖముగానున్నానని చెప్పుము.

ఈపలుకులు వినగనే శాంత గుండెలు కరగిపోయెను. దుఃఖము పొంగుచుండెను. ఆమె నోటివెంట మాట రాలేదు. కృష్ణునికాళ్ళను రెంటిని తనహస్తములతో బట్టుకొని 'నాథా! నేనే మీయభాగ్యశాంతను. నేను తమకు చేసిన ఘోరవిద్రోహమునకు తమరు నాకెట్టి శిక్షను విధించినను సిద్ధురాలనై యిచ్చటకు వచ్చితిని. నన్ను గోదావరిలో దుమికి ప్రాణత్యాగముజేసికొని అపకీర్తిని బాపుకొనమనినచో నట్లేచేయుదును. నాథా, ఆజ్ఞ.'

కృ:—శాంతా! లెమ్ము. నిన్ను నేను పోలికపట్టలేనట్లయిపోయి ని. నిన్ను చూచినంతమాత్రమునసె నేను సంతుష్టుడనైతిని. ఏడ్వకుము. నీవుచేసినతప్పుకు నీవు పరితపించుటచేతనే నీవిచ్చటకు వచ్చితివి. అదే నీకుశిక్ష. దైవమే నిన్నుక్షమించెను. ఎవరికి వారే క్షమించుకొనవలెను. తాను చేసినతప్పులకై తాను వగచుటయే క్షమార్పణ. నాకు భార్యయున్నదిగాన నిన్ను నేను మరల స్వీకరింపజాలను. అట్లుకాకున్న నాకేమియు అభ్యంతరములేకుండెడిది. నీవు పిన్నదానవు. నిన్నుచూడగ సంసారము వదలివేయరాని దానవుగనున్నావు. ఇది నీకుతగదు. ప్రపంచసుఖమును పూర్తిగాననుభవింపనిది త్యాగముచేయరాదు. సంపూర్ణముగ అనుభవించి విరక్తి జెందిన పిమ్మట త్యాగము చేసినచో అది స్థిరముగానుండును. చిన్నవయస్సున అనుభవముచాలక, కోపముచేతనో, కోరికచేతనో, సంతోషముచేతనో, పరులమెప్పుకొరకో త్యాగముచేయుట వ్యర్థము. నీపై నాకెప్పుడును ప్రేమ గలదు. ప్రస్తుతపరిస్థితులవలన నిన్ను నావద్ద నుంచికొనిన మనకిద్దఱకును మనశ్శాంతియుండదు. శాంతిలేనిది సౌఖ్యములేదు. అందుచే నీవు పూర్వపు సంగతులన్నియు మఱచి ఎచ్చట నుండిన నీకు సౌఖ్యముగా నుండునో అచ్చట నుండి తృప్తిగ సౌఖ్య మనుభవింపుము.

శాంత:—నాథా! నాదుశ్చేష్టిదమును మఱచితిరనియు, నన్నుక్షమించితిరనియు, నాచేతులు పట్టుకొని మీరుచెప్పినగాని నాకుశాంతిలేను.

కృష్ణుడు అట్లేచేసెను. శాంతసంతోషించెను. కాని ఇక నేమిచేయవలెనో ఆమెకును తోచలేదు.

౫

సుంద—ఏలూరు విడచి నేటికి 8 రోజులైనది. తనపనితలంపే మరచెనుగాని శిరివాకుకు యిదివరలో తాను ఉద్యోగముమీద వచ్చియుండుటచె అప్పుడతనికి తనకచ్చేరి సంగతులు జ్ఞాపకము వచ్చుచుండెడివి. నాడు ఆతడు డేరాలో మకాముచేసి నౌకర్లుచాకరులతోనుండి కావలసినఆహారపదార్థములుభుజించుచు, అరికాలుమన్ను కాకుండనుండి, నేడు రెండురోజులనుండియు పొరుగింటిఅరుగులపై చాపమీద దొర్లుచు, వారు పెట్టిన అన్నమును తినుచు శాంత తనతో యెప్పుడువచ్చి మాట్లాడునాయని వేచియుండవలసినవాడాయెను.

కాపోటు ఒకకారాగారమువలె నుండెను. తానిదివఱకు కచ్చటికి వచ్చినప్పుడు తన యెదుట నిలబడుటకైనను తగనిరెడ్లు తనతో సమానులుగా కూర్చొని మాట్లాడుచుండిరి. అది తనకు కష్టముగానుండెను గాని వైరాగివేషములోనుండిన తానేమి చేయగలడు? అతనికి ప్రతినిమిషమును ఒకసంవత్సరముగా కనబడుచుండెను. కడకు నిట్లుండుట అతనికి చాలా కష్టమనితోచెను. కాని శాంతవిషయమైయాలోచించెను. ఆమె సంసారమును విసర్జించినచో తనకేమియు ప్రయోజనము లేదనియు, తాను ఆమెవలె బ్రతుకుట దుర్లభమనియు, ఆమె లేనిలోపము కొద్దికాలమునకు సర్దుకొనవచ్చుననియు ఆలోచించి ఆమెను కడసారి చూచి మాట్లాడిపోవుటకై యతడామెకొఱకై వెతకుచుండెను.

కృష్ణుని సెలవుగైకొని శాంత, శిరివాకువచ్చెను గాని ఊరిలోనికి పోవుటకై సిగ్గుపడి యికముందు కార్యక్రమమేమియుతోచక సుందరునితో మాట్లాడినతరువాత నిశ్చయింప నుద్దేశించెను. అడవిలో దుంపలు, కాయలు, పళ్లు తిని బ్రతుకగల ఆమె యావిషయమై అంత ఆలోచింపనవసరము లేదు. ఆమె కొండకాలువలో స్నానము చేసి తల తుడుకొనుచుండగా సుందరుడు ఆమెను చూచెను. ఆమె యాకాలవమధ్యగల యొకఱాతిపైకూర్చొని తనపాదములను రెంటిని నీటిలోబెట్టి వాటిపై నీరుపారుచుండగచూచి ఆనందించుచుండెను. ఆమె మొగమునగల సంతోషముజూచి సుందరుడు అపరిమితానందుడయ్యెను. ఆమెకోరిక ఫలించియుండవచ్చును. అట్లయిన ఆమె ఈగ్రామమును విడిచిరాదేమో అని యతడు తలంచి మిగుల విచారించెను. తర్వాత మెల్లగవెళ్లి ఆమెను సమీపించి 'శాంతా' అని పిలచెను.

శాంత:—(ఉలిక్కిపడి చూచి) అయ్యో! నిన్నెట్టి కష్టములపాలు జేయుచున్నాను. అంతటి సుకుమారునకు యిట్టి యిబ్బందులు అనవసరముగా నేల కలిగించితిని? నాతో నీవు ఈకష్టములు భరింపలేవు. ఈ 8 రోజులకే నీరూపము మారిపోయినది. నాకొఱకై నీవు కష్టపడవలదు. నీవు నీస్వగ్రామమునకు వెడలి సుఖముగానుండుము.

సుందరుడు:—మెల్లగ ఆమెప్రక్కను ఆరాతిపై కూర్చొనెను. ఆమెచెంత నున్నప్పుడు ఆమెను వీడిపోవు నాలోచన ఎగిరిపోయెను. తనకు కైలాసమున నున్నట్లు తోచెను. "శాంతా మనమిప్పుడు చేయునదేమి? కృష్ణుడు నిన్నుక్షమించెనా?"

శాంత:—క్షమించెను. తాను మరల వివాహమాడెను. నామనసార వానితో ప్రసంగించితిని. నామనమున గల దుఃఖమంతయు నిప్పుడు పోయినది.

సుంద:—అట్లయిన మనమిద్దరము తిరిగి ఏలూరునకు పోవుదమా?

శా:— నేనెందుకు?

సుంద:—ఇచ్చటనుండి నీవు చేయునదేమి?

శా:—ఇచ్చటనుండియే భగవంతుని ధ్యానము చేయుచు నాయిచ్ఛానుసారము తిరుగుచుందును.

సుంద:—అచ్చటను అట్లే ధ్యానముచేయుచు నీయిష్టానుసారము తిరగవచ్చును.

శా:— నేను నీకు భార్యననుమాటమాత్రము నీవు మరువవలెను. నేను నీకు స్నేహితురాలివలెనే యుండవలెను. మనకిద్దరకును ఒక్కయింట నుండుటతప్ప మరెట్టి సంబంధము నుండకూడదు.

సుంద:—అట్లే చేయుదము రమ్ము.

౭

శాంతాసుందరులు ఏలూరు చేరిరి. ఇంటియందు నౌఖరులందరకు వారిరాక మిగుల యాశ్చర్యమును

కలిగించెను. సుందరుడు చాలా నిరసించియుండెను. శాంత ప్రవర్తన మారెను. ఆమె కుర్చీలపై కూర్చొనుటలేదు. మంచములు, సబ్బులు, తెల్లని బట్టలు ఉపయోగించుటలేదు. తనపని తానే చేసుకొనుచుండెను. సాయంకాలములయందు ఆమెయు సుందరుడును కలసి వసారాలో మాట్లాడుదురు. ఆమె బయటనే పరుండును. నగలన్నియు తీసివైచెను. కాషాయవస్త్రములనే ధరించెను. ఫలాహారాదులను మాని సాధారణభోజనమే చేయుండెను. ఇట్లు 2 నెలలుగడచెను. సుందరుడు మామూలుప్రకారముగా ప్రవర్తించుచుండెను. కాలమహిమనుబట్టి మనుష్యులు మారిపోవుచుందురు కదా. పూర్వము సౌందర్యలోకమున తాండవమాడెడి శాంత నేడు సాత్త్వికస్వరూపిణి యాయెను. ఆమెను అట్టిస్థితిలో నిత్యము చూచుచుండుట సుందరునికి మిగుల కష్టముగనుండెను. పరులు తన్ను ఆమె మార్పుకు కారణమడుగ నాతడామెవృత్తాంతము చెప్పుటకు లజ్జించెడివాడు. ఆమెను సంసార జీవితంలోనికి మరల దింపకున్న పరులు తన్ను చూచి పరిహసించెదరేమో అనుభీతి కలిగెను. ఒకనాడు సాయంకాలము ఇద్దరుకలిసి యొకచోటగూర్చుండిరి. అప్పుడు సుందరుడు శాంతనుచూచి, 'శాంతా! నిన్నుగురించి పరులు నన్నుతలుచుగా అడుగుచున్నారు. నీయోగనిష్టకు సరియైన వసతులు లేనట్లున్నవి. నీవును చిక్కినదానివలె నున్నావు' అనెను.

శాంత:---అందులకు నన్నేమి చేయమందువు?

సుంద:--- నేటిరాత్రి సావిత్రీసత్యవంతులకథను గూర్చిన సినిమా ప్రదర్శనము. అదిచూచిన నీవేమి చేయవలెనో నీకే తెలియును.

శా:---సినిమా అనిన నేమో నాకు తెలియదు. నేడు వెళ్లుదమా?

సుంద:---సినిమాకు యిట్లుపోకూడదు. నీవు ఇతర స్త్రీలతో కూర్చున్నప్పుడు వారివలెనే యుండవలెను.

శాంత:---ఏమి! ఈబట్టలతో నన్ను చూడనివ్వరా?

సుంద:---ఈబైరాగిగుడ్డలతో నీలాటిపడుచువారు కనబడిన తుంటరులు అచ్చట నిన్నుగూర్చి అల్లరిచేయుదురు. అప్పుడు నీకు సినిమా చూచుటకు అవకాశముండదు. నీవు సన్యాసివలె కాక సంసారివలె రావలెను. నీకు తెల్లనిబట్టల పైన యిష్టము లేకున్న యింటికివచ్చినతరువాత నీయిష్టప్రకారముగ నుండుము.

శాంత:---అట్లయిన నీవు చెప్పినట్లు నేటిరాత్రికి మాత్రము చేయుదును.

సుంద:---అట్లేకానిమ్ము. తలదువ్వుకొనుము. నీవిప్పుడు మాసినశాంతవలె కనబడుచున్నావు.

శాంత:--- విడచినవి మరల అవలంబించుట నాకిష్టములేదుగాని నేటికిమాత్రము నీవు చెప్పిన ప్రకారము చేసెదను.

పిమ్మట శాంతాసుందరులు సినిమాకుపోయిరి. రాత్రి యింటికి తిరిగివచ్చునప్పుడు,

సుంద:---శాంతా! చూచితివా? సినిమా అన నేమో!

శాంత:---నిజముగా మనుష్యులు ఆడినట్లేయున్నది. దైవము సావిత్రికోరిక నెరవేర్చునప్పుడు నా దేహము కంపించినది.

సుంద:--- పతివ్రతామహాత్మ్యము మన నేమనుకున్నావు?

శాంత:---నేనట్లుచేయుటకు వీలులేదుకదా?

సుంద:---లేకేమి?

శాంత:---నాకు పతియెక్కడ? కృష్ణునివిడచితినికదా?

సుంద:---దైవఘటనవలన సంప్రాప్తించినదానికి ఎవరేమి చేయగలరు? కృష్ణుడు మరలవివాహమాడెను గనుక వానిని నీవు పతిగానెంచ తగదు. నీకిష్టమయిన మరియొకరినైనను పతిగా నెన్నుకొని పతివ్రతమును ఆచరింపుము. నే

డు మనము అలసియుంటిమి. కొంచెము మిఠాయిని తీసుకొనిపోయి భుజింతము.

శాంత:—మిఠాయిని నేను తినను.

సుంద:—నే చెప్పినట్లు వినెదనంటివి కదా!

శాంత:—సినిమా చూచుటకు మాత్రమే.

సుంద:—ఇట్లే పాతివ్రత్యమును సలుప నుంటివేమో?

శాంత:—బాగుగ నేయున్నది. నిన్ను పతియని యంటినా?

సుంద:—అట్లేమియు అనలేదుగాని నేను చెప్పిన మాటను వినుము. నీవు పాతివ్రత్య మవలంబించుటకు నీకు పతియుండవలయును కదా!

శాంత:—అయిన నన్నిప్పుడేమి చేయుమందువు?

సుంద:—నేడు రాత్రి ముగియునంతవఱకు నేను చెప్పినట్లు నడచుకొనుమని నామనవి.

శాంత:—నీమాటలు నాకర్థమగుటలేదు.

సుంద:—మనము మనయింటికిపోయి, సుఖముగ భోజనఫలాహారాదుల నొనర్చి సినిమాలో చూచిన సావిత్రీ సత్యవంతులవలె నుందము.

శాంత:—నేటిరాత్రికి మాత్రమే నీవు చెప్పినట్లు నడచుకొందునంటిని. రేపటినుండి నీమాటను నేను వినజాలను.

సుంద:—ఆవిషయమై రాత్రిగడచినవెనుక ఆలోచించుదము.

శాంతాసుందరులు శయ్యాగారమున కుర్చీలపైన గూర్చుండియుండిరి.

శాంత:—సంసారమునుండియే వైరాగ్యము చూడగలిగినప్పుడు విరాగులవలె యేల ప్రజలు తమ గృహములను విడచి వనములకుపోయి తపము లొనర్చెదరు.

సుంద:—సంసారమునెడల విరక్తిజెందియో లేక మనోవ్యాకులముచేతనో, లేక పిచ్చిచేతనో నిర్జనప్రదేశములగు నరణ్యములకు బోవుదురు. అట్లు వారు అడవులకుపోయి జపమొనర్చినచో ప్రపంచమునకేమి యుపకారమొనర్చిన వారగుదురు?

శాంతకును కృష్ణుడు చెప్పిన పలుకులు జ్ఞాపకమునకు వచ్చినవి. సంసారసౌఖ్యము ననుభవింపనిది వైరాగ్యము కుదురనేరదను మాట స్ఫురించెను. సుందరుడుకూడా అట్లే చెప్పుచుండెను. సావిత్రికి పతిభక్తివలననే దైవము కనబడెను కదా. అట్లే తానును పతిభక్తికలిగి యుండవలయునను నుద్దేశము కలిగెను. సుందరునికిని ఆమె నెట్లైనను తన పత్నిగ బడయు నుద్దేశముండెను. వారిరువు రట్టియుద్దేశములతో శయ్యపైన తమ దేహములను వాల్చిరి.

# నూతనరష్యాలో స్త్రీల హక్కులు

శ్రీ ఎ. వి. రామచంద్రరావుగారు, బి. ఏ.

సోవియటురాజ్యమున స్త్రీపురుషభేదము పాటింపబడుట లేదు. ఏవో కొన్ని తప్ప మిగిలిన ఉద్యోగము లన్నిటియందు పాల్గొనుటకు స్త్రీల కవకాశమున్నది. ప్రభుత్వోద్యోగశాఖలందు స్త్రీలనేకులు పనిచేయుచున్నారు. కార్మికాగారములందును, పొలములందును, గృహనిర్మాణము, సరకుల నెగుమతి దిగుమతి చేయుట మొదలగు పనులయందును, స్త్రీపురుషులుకలిసి పనిచేయుచున్నారు. 1930 సం॥ లో కృషిసల్పువారిలో మూడవవంతుస్త్రీలని ప్రభుత్వమువారు చాటియున్నారు. పిమ్మట ఒక సంవత్సరములోపల పదిలక్షలస్త్రీలు, ఉద్యోగములందు చేరిరని అఖిలవాణిజ్యసంఘమువారు చాటియున్నారు. గనులలోను, అపాయకరమగు కొన్నిపనులయందును మాత్రము స్త్రీలు నియమింపబడుట లేదు. కాని సాధారణముగ కష్టయుతమగు పనుల నన్నిటిని స్త్రీలు నిర్వహించుచున్నారు. రష్యనువారి "ఐదువత్సరముల ఏర్పాటు" యిందులకు కారణమై యుండనోపు.

మాటవరుసకైనను స్త్రీలు మంచి వేతనముల గడించుచున్నారు. చట్టప్రకారము 'సమానమగుపనికి సమానజీతము' యివ్వబడును. కాని పురుషులు స్త్రీలకంటె యెక్కువ చాకచక్యముగల పనుల నిర్వహించుటచేతను, చిల్లరపనులు చేయు యేర్పాటు వారికి సహాయకారిగనుండుటచేతను స్త్రీలకంటె నెక్కుడుగ గడించెదరు. సంఘభీమాయందుమాత్రము వ్యత్యాసము లేదు. స్త్రీపురుషు లెవరును చందాలను చెల్లింపరు. లాభము లందరకు నొకటియే.

ప్రసవసమయమునందు రష్యా, స్త్రీలను మిక్కిలి ఆదరించుచున్నది. కాయకష్టపడి జీవించువారికి ప్రసవమునకుముందు రెండు నెలలు పిమ్మట రెండు నెలలు జీతముతో సహా సెలవీయబడును. ఆఫీసులందు ఉద్యోగము సేయువారికి ముందు ఆరువారములును పిమ్మట ఆరువారములును వేతనముతో వ్యవధి యివ్వబడును. ఇదిగాక ఉచితవైద్యసహాయ మివ్వబడును.

స్త్రీలకు వారిస్వవిషయములందు నూతనరాజ్యమువలన మార్పులు గల్గినవి. వివాహము, విడాకులు పుచ్చుకొనుటనుగూర్చిన సోవియటు చట్టములు లోకుల నాశ్చర్యమున ముంచినవి. వారువారు తమకిచ్చవచ్చినట్లు వెఱ్ఱిమాటలాడజొచ్చిరి. స్త్రీలందరొకరుగ యెన్నబడుటలేదు. స్త్రీపురుషునిచేతి కీలుబొమ్మకాదు. వ్యభిచారము లేదు. వ్యభిచారము పాపకార్యమగుటచే శిక్షింపబడును. అచటచట వ్యభిచార గృహములుండవచ్చునుగాని అవి చాలతక్కువ. యూరోపుఖండమునవలె, ప్రభుత్వ ఆమోదముబడసి నడిపింపబడు వ్యభిచారగృహము లిచట లేవు. చాటున పోలీసువారి కండ్లలోదుమ్ముకొట్టి కొందరి విటులసహాయమున జరుపబడు వ్యభిచారమును లేదు. వ్యభిచారవృత్తిచే జీవించువారును లేరు.

రష్యాలో వివాహ మతిసులభము. వివాహము చేసుకొనగోరు దంపతులు రిజిస్ట్రీఆఫసునకువెళ్లి తమ్ముగూర్చిన కొన్నిముఖ్యవిషయములను తెల్పవలెను.పిమ్మట రిజిస్ట్రారు వారికి సలహానిచ్చును. ఆఫసునకు ప్రక్కగదిలో, స్త్రీపురుష గుహ్యేంద్రియములు, ప్రసవముగూర్చిన విగ్రహములు, పటములు, గర్భవిచ్ఛిత్తిని కల్గించుకొనుటకు పోవలసినప్రదేశములు ఆసుపత్రులగూర్చిన పలకలు కట్టబడియుండును. మొట్టమొదటికాన్పుతప్ప గర్భవిచ్ఛిత్తి గల్గించుకొనుట రష్యాలో నేరముకాదు. ఇవిగాక సంతోషముగనుండు కుటుంబము ఆహారము, నిద్ర, పరిశుభ్రత మొదలగువిషయములను విశదీకరించు చిత్రము లను యీగదియందు గలవు. ఈప్రదర్శనమును చూచినవెనుక దంపతులు రిజిస్ట్రారువద్ద దమవయసు, పుట్టుపూర్వోత్తరములు తెల్పి వివాహమాడుదురు. ఒండొరుల ఆరోగ్యస్థితి చక్కగ నెరుగుదుమని వారు ప్రమాణము చేయవలెను. అనృతమాడినచో నేరముక్రింద పరిగణింపబడును. దేవాలయములందును వివాహము జరుపవచ్చునుగాని లౌకికవివాహమే ఆమోదింపబడును. వివాహముఅయినవెనుక స్త్రీ తనభర్త నామము స్వీకరింపవచ్చును. లేక తనపేరు ఉంచుకొన్నను ఉంచుకొనవచ్చును. భర్త భార్యపేరును గ్రహించినను గ్రహింపవచ్చును. భర్తకు భార్య బానిసయగుటలేదు. వివాహమునకుపూర్వము భార్యకు ఆస్తియున్న అది ఆమెదేయగును. పిమ్మట గడించుఆస్తికి యిరుపురును బాధ్యులు. పనిదొరకకయో శక్తిలేకనో గడింపకున్న సమయమున ఒకరినొకరు పోషింపవలెను. వివాహముచేసుకొనకయే భార్యాభర్తలుగ నొకచోట నివసించు దంపతులకును యీపోషణ బాధ్యతకలదు. అట్లు నివసించుటను సంఘము తప్పని భావింపదు.

రష్యాలో ఆలుమగలు విడాకుల నతిసులభముగ పొందవచ్చును. ఎట్టి కారణమును తెల్పక ఆలుమగలలో నెవరైనను అర్జీయిచ్చి విడాకులనుపొందవచ్చును. బిడ్డలు కల్గియుండినవారిని చక్కగపోషింతుమని మాత్రము పూచీనివ్వవలెను. అభిప్రాయభేదములున్న రిజిస్ట్రారు పరిష్కరించును. అతనివలన కానిచో లాకోర్టులు సహాయపడును విడాకులకింత వసతులుండుటచే నాల్గింట ఒకటిచొప్పున వివాహ విచ్ఛిన్నములగుచున్నవి. అమెరికాలో ఆరింట ఒకటివంతున విడాకులు తీసుకొనుచున్నారు. కూడినంతవరకు, అనవసరముగ కొట్లాడి విడాకులు తీసుకొనుట భావ్యముకాదనియు, నిదానముగ యోచింపుడనియు స్నేహభావమున రిజిస్ట్రారు దంపతులకు సలహానిచ్చును. మాస్కో మొదలగుపట్టణములలో యివి హెచ్చు; పల్లెటూళ్ళలో తక్కువ.

వివాహచట్టములు, సంఘభోజనము, సంఘజీవనము మొదలగువాటిచే కుటుంబజీవనము పాడగుచున్నదని కొందరి యభిప్రాయము. కృషి, వ్యవసాయములు యంత్రమూలకముగ నగుటచే కొద్దిగ కుటుంబజీవితము చలించియుండవచ్చునుగాని, మొత్తముపైని భార్యాభర్తలు తమబిడ్డలతో సుఖముగ కుటుంబజీవితము నెఱపుచుండుట యింకను గాంచగలము.

---



కొనేవాడు:—మీరానోటీసులో నుదహరించినట్లు సైకిలుతోగూడ గంట, దీపము మొదలైనవిగూడా యివ్వాలి.

అంగడివాడు:—అలాగైతే నీకు అందులోనున్న ఆడమనిషినిగూడా యివ్వాలి కాబోలు.



డాక్టర్:—మీ చెవుడును బాగు చేయుటకు నాకు 50 రూపాయలీయవలెను.

చెవిటివాడు:—అయ్యా, మీరు చెప్పేది నాకు వినబడడంలేదు.

## —పాఠకుల రహస్యములు-సంపాదకుని సలహాలు—

ఎట్టి సలహాలు కావలసినను పాఠకులు వ్రాయుచో సత్సలహాలొసంగబడును. పత్రికలో ప్రకటితము కావలెననిన గురుతు నామము లుండవలెను. ప్రతియుత్తరమునకు పూర్తి విలాసమవసరము. ప్రత్యేకసలహావలయునన్నచో విలాసము గల కవరు ప్రశ్నతో పంపబడవలయును. అ॥ సం॥

''సుహాసిని'' ఉంగుటూరు:—నాకు చిన్నతనమునందే పెండ్లియైనది. భర్త కూడా అప్పుడే పరలోకానికి వెళ్లాడు. నాకు యుక్తవయస్సు రాగానే నేను బాలవితంతువునన్న సంగతి నాకప్పుడు తెలిసింది. మావాళ్లు బీదవాళ్లు అవడంచేత నన్ను చిన్నప్పుడే ముసలివాడికిచ్చి పెండ్లిచేశారు. మఱిన్ని మావాళ్లు పూర్వాచారపరాయణులు. నాకు మళ్ళీ పెళ్లి చేసుకొందామని యిష్టంవున్నప్పటికీ వాళ్లు వొప్పుకొనడంలేదు. పైపెచ్చు వాళ్లు నాకు వేదాంతతత్త్వోపదేశాల్ని ప్రారంభించి, నన్ను ఆధ్యాత్మిక చింతనాసక్తురాల్నిగా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఈసందర్భంలో తమ సలహా యేమిటి?

మీతల్లిదండ్రులు కేవలం ధనాశాపరులై, మీజీవితాన్ని యనంతవితంతూ దుఃఖాంబుధిలో ముంచివేశారని మీరు వ్రాసిన విషయములవల్ల విశదపడుచున్నది. మీచిన్నతనమున... అనగా పెండ్లియనిన నేమో తెలియనియజ్ఞాతవయస్సున మీకు చేయబడినవివాహము కేవలము పిల్లలాడే బొమ్మలాటవంటిదేగాని మఱి వేఱు కాదనుట నిస్సంశయము. అట్టి పెండ్లి నిజమైనయాదర్శములతో పరిగణింపబడలేదు. మీకిప్పుడు యుక్తవయస్సువచ్చి యిహలోక సంసారచక్రమున బాల్గొనవలసియుండగ అట్టి యర్హత మీకు లేదనడం మహాపాతకం. మీవాళ్లు మీకు బోధించే వేదాంతతత్త్వంవల్ల మీకేమీ లాభంలేదు. ఐహికసంసారసుఖమును పూర్తిగ అనుభవించనిదే యెట్టివారుగాని నిశ్చలభక్తులు కాజాలరనుటతథ్యం. అందుకనే పెద్దలు ''భోగికానివాడు యోగికాడు'' అని నుడివిరి. కాబట్టి యీసంగతి సందర్భముల నన్నిటిని వారికి బాగుగ నచ్చచెప్పవలెను. అప్పటికి వారిపురాతన ఛాందసభావాన్ని వొదలకపోయినచో, మీస్వీయబుద్ధిప్రకారమే నడుచుకొనుట యుత్తమోత్తమము.

''సునీతి'' బెజవాడ:—నాభర్త నన్నెప్పుడును అయినదానికి కానిదానికి గొడ్డును బాదినట్లు ఊరకకొట్టుతుంటారు. నేనెంతకాలమునుండియో సహించియున్నాను. ఇప్పుడు నాకువిరక్తిపుట్టి ఎక్కడికైనా పాఱిపోవుదమా అని అనుకుంటున్నాను. అట్లని ఆయనకు నాపైన ప్రేమలేదని నేను చెప్పను. మఱిన్ని ఆయనకేలాంటి దురభ్యాసములును లేవు. కాని ఆయన నన్ను పెట్టేబాధల్ని నేను సహింపలేకుండావున్నాను. ఈవిషయంలో మీహితవు నాకుపకరిస్తుందేమో అన్నసమ్మకంతో వున్నాను.

మీభర్తయొక్క ప్రవర్తన కొంతవఱకు వింతగానేవుంది. అతనిస్వభావమంత స్థిరమైనదికాదు. కొంతవఱకు చంచలస్వభావుడనియే తోచుచున్నది. అట్లుండుటవలన, మీరతని యభిమతము ననుసరించి ప్రవర్తింపవలసియుండును. అతనిమాట కెదురాడక, అతడు చెప్పిన వానిని విమర్శింపక, వెంటనే

నిర్వర్తించుచు, మిగుల భయభక్తులతోడను, అణకువతోడను, ఆతడడిగీ అడగకముందే అన్నియు అతనికి సిద్ధము చేయుచున్నయెడల, ఆతనిని మీరాకర్షింపగలుగుదురు. ఒకమాసము రోజులలో నతడు మీయెడల సంపూర్ణప్రేమ విశ్వాసములను కలిగియుండగలడు. ఈవిషయమై మీరెట్టివిగాళను, విచారమును గలిగియుండ నక్కఱలేదు.

---



డాక్టరు:—ఇవాళ మీముఖము కళగా వున్నది చూశారా మరి?

రోగి:—అవును. మీమందుసీసాపైన వ్రాసివున్నప్రకారమే చేశాను.

డాక్టరు:—ఏం వ్రాసివుంది?

రోగి:—సీసామూతిని గట్టిగ మూసియుంచవలెనని వ్రాసివుంది. నేనూ అట్లే చేశాను.



స్త్రీ:—ఏమబ్బాయి! నీవు ఇచ్చేపాలు పట్టి నీళ్లుగా వున్నాయేం?

పాలవాడు:— అమ్మా! అలాగా; నేనేమి చేసేది? ఈపాడుఆవులు ఎండకోర్వలేక ఎక్కువగ నీళ్లను త్రాగుతున్నాయి.



ముద్దాయి:—అయ్యా! నాకెవరును దిక్కులేరు. నాకుండడానికి యిల్లు తినడానికి తిండీ లేదు. కాబట్టి నాపై కరుణవుంచాలి.

జడ్జి:—పాపం, అలాగా. నాకు నీస్థితి చూస్తే మిగుల జాలిగవున్నది. నీకుండడానికి యిల్లు తినడానికి అన్నం, తోడుకు స్నేహితులు మొదలైన సౌకర్యములను 9 మాసములవఱకు నీ వనుభవించుట కుత్తర్వు నిస్తున్నాను.

# పశువుల నెట్లు పోషింపవలయును?

## ప్రతిదినము మనము చేయవలసిన విధులు

**మీ యెద్దులను బాగుగా మేపుడు.**—మీ భూములనుండి మంచి పైరు రావలయునని కోరిక నుండినయెడల, మీభూములను, మీరు బాగుగా సేద్యము చేయుటకుగాను, మీ యెద్దులను బాగుగా మేపవలయును. మనము బాగుగా భుజించనియెడల, పనిచేయుట కష్టమని యెల్లరకు తెలిసిన విషయమే. ఆరీతిగనే మన యెద్దులను బాగుగా మేపనియెడల, సేద్యము చేయుటకు వాటికి శక్తియుండదు. మనయొక్క జీవితము మన పశువులపై నాధారపడి యున్నది. కావున, పశువులను జాగ్రత్తగా చూచుకొనుట తప్పనిసరి. ఎద్దులను పస్తు పెట్టినయెడల మనమే పస్తుపడవలయును.

ఎద్దులు చిక్కిపోయేటట్లు మేపకూడదు. పని చేయునప్పుడు, పశువులు వాటియొక్క శక్తిని యుపయోగించును. కాన, వాటిని జాగ్రత్తగా మేపనియెడల శక్తి తగ్గిపోవును. శక్తి తగ్గిపోవుటవల్ల తాము చేయగలిగినంత పని చేయలేవు. సాధారణముగా, నెల్లూరు యెద్దులు, సరియైన స్థితిలో నుండుటకు, పని యుండినప్పటికి, లేకపోయినప్పటికి, ప్రతిదినము 15 పౌనులు (రతులు) మేత నియ్యవలెను. మరియు, ప్రతిదినము పని చేసినయెడల, 2 పౌనులు (రతులు) ప్రత్తి గింజలతో, 2 పౌనులు వేరుశెనగ పిండిని కలిపి మేత పెట్టవలెను. పనిలేని కాలములో, 1 పౌను ప్రత్తిగింజలతో 1 పౌను వేరుశనగపిండి కలిపి, మేత నీయవలెను. కాని పూర్తిగా మానివేయకూడదు. ? గేయము పశువులనుకూడా పైరీతిగా మేపవలెను.

**మంచి పశువుల నుంచుకొనుము.**—మనయొక్క జీవితము, మన పశువులపై నాధారపడి యున్నది. మనము, మంచి పశువుల నుంచుకొని, జాగ్రత్తగా మేపినయెడల, భూములను బాగుగా సేద్యముచేసి మంచి పైరును పండించగలము. మంచి పశువులతో, కొద్ది కాలములోనే పెద్ద పనిముట్లతో సేద్యము చేయగలము. మంచి పశువులతో, సాధారణమైనటువంటి యినుప నాగలితో, ఒక్క పర్యాయము దున్నిన చాలును. కాని, బలహీనమైనటువంటి పశువుల నుపయోగించి, చెక్క నాగలితో, 5 పర్యాయములు దున్నినప్పటికి సేద్యము తృప్తికరముగా నుండదు.

మంచి పైరుకున్ను, చెడుపైరుకున్ను వ్యత్యాసము. ఒకదినము ముందువెనుక దున్నుటలోను, విత్తనము వేయుటలోను ఉన్నది.

మంచి పశువులను కొనుటకుగాని, మేపుటకుగాని, అధికముగా సొమ్ము ఖర్చుపెట్టవలయును. ఇది లాభకరమైన కార్యము కాదని జనులయొక్క యభిప్రాయము. కాని యిది కేవలము తప్పు అభిప్రాయము. మంచి పశువులను కొనుటకు, కొంత ద్రవ్యము అధికముగా పెట్టవలెను గాని, వానిని మేపుటకు బలహీనమైన పశువులను మేపుటకంటె అధికముగా ఖర్చు కానేరదు. బలహీనమైన పశువులు, తేలిక పనులకు మాత్రమే యుపయోగపడును; బరువైన పనులకు నుపయోగపడవు. కాని మంచి పశువులు, అన్ని పనులకు నుపయోగపడును.

బలహీనమైన పశువులైనచో పెక్కు జతలను పెట్టుకొనవలయును. అప్పుడు వాటిమేత ఖర్చు బలమైన పశువులయొక్క మేత ఖర్చుకంటె. అధికముగా నగును.

బలమైన పశువులను కొనుటకు మొదట మనము కొంచెము హెచ్చుగా ద్రవ్యము ఖర్చు పెట్టినప్పటికి, వాటి మేత ఖర్చు తక్కువగును. ఇదిగాక, సేద్యము బాగుగాచేసి, మంచి పైరును పండించగలము. పెక్కు బలహీనమైనటువంటి జతలను కొనుటలో తక్కువ ద్రవ్యము ఖర్చు పెట్టినప్పటికి, మేపే ఖర్చు హెచ్చు అగును. అదిగాక సేద్యము బాగుగా నుండనియెడల, మంచి పైరులు పండింపలేము.

ఎవరైతే బలహీనమైన పశువుల నుంచుకొని, బాగుగా మేపరో, వారిని ఒక పెద్దయేటిని నీదుటకుగాను మెడకు నొక బరువైన వస్తువును కట్టుకొనిన వానితో సరి పోల్చవచ్చును.

బాలుడు:—నాయనా, నీవు నిజం చెప్పు; మీతాత చచ్చిపోయిన తర్వాతనే నీవు ఈపొగచుట్టను త్రాగడం ప్రారంభించావుకదా!



తండ్రి:— (          )

బాలుడు:—నాయనా, మా ట్లాడవేం?

తండ్రి:—నోరుముయ్యి; భడవావా.

# ఆదిమనృత్యవిశేషములు

డా॥ ఎస్. శేషగిరిరావుగారు, ఎల్. ఐ. ఎమ్.

ఈవ్యాసమునందు ప్రపంచమునం దాయాప్రదేశములలో నీనృత్య మెట్లు గావింపబడినదియు సవివరముగ విశదీకరింపబడినది. ఈకళ, దేహారోగ్యమున కెంతయు దోహదకారియైయున్నది. ఈ నృత్యమును గావించెడివారి కొకవిధమగు ధైర్యస్థైర్యములును, వీరావేశమును గల్గును. వీనిలో నొక్కొక్క భావోద్వేగమున కొక్కొక్కవిధమగు నృత్యము కలదు. ప్రస్తుత మవి యిప్పుడు పూర్తిగ విస్మరింపబడుచుండు టెంతయు విచారకరము. పాఠకులీవ్యాసమును శ్రద్ధగ పఠించినచో పూర్వమీనృత్యము ప్రపంచమం దెట్లెట్లుగ నవలంబింపబడెనో, దానియాదర్శము లెట్టివియో విస్పష్టములగును.

దక్షిణాఫ్రికా:—

ఆఫ్రికాజాతివారి నాట్యాభినయములందు వారల యమాయికమనోభావవృత్తమంతయు విస్పష్టముగ ప్రతిబింబించును. దక్షిణప్రాంతమునందలి కాఫిరు లను నీగ్రోలు మద్యపానమొనర్చి, రాత్రియంతయు నృత్యమునలుపుచుందురు. అట్టియెడ, సర్వసాధారణముగ వారలు మత్తచిత్తులై యొండొరులతో బోరాడుకొనుచు నుదయముకాగానే పోలీసుకోర్టులలో హాజరుఅగుచుందురు. మఱియు వారు తప్పత్రాగి అనుజ్ఞాపత్రములు లేకయే రాత్రులందు విచ్చలవిడిగ సంచరించుచున్నందులకై తెల్లజాతివారు వారిని గొప్ప నేరస్థులుగ పరిగణించుటగూడ పరిపాటి.

దక్షిణాఫ్రికాలో నిప్పటికినిగల సమరనాట్యమొనర్చు నన్నితెగలకంటె జూలూతెగవారి నాట్యమే హృదయరంజితమగును. ఒడలంతయు సమరసన్నాహ విషయికవర్ణముల జిత్రించుకొని, యిటునటు కంపించెడి యీకెలచే పొదగబడిన శిరస్త్రాణములనుధరించి, చారలుగల డాలులను, బాకులను ధరించి, నృత్యమునకై కదలునపుడు వారిలోనెవరినైనచూచినచో భయావహమగును. ఆవిధముగ వారలు బారులుదీఱి భూమి దద్దరిల్లునట్లుగ పదఘట్టన మొనర్చుచు, తమచేతగల యాయుధముల నటునిటు విసరుచు, నట్టహాస మొనర్చుచు, ఆమరణాంతము పోరాడుటనుగూర్చిన యభినయ విశేషముల నెల్ల ప్రస్ఫుటీకరింతురు.

స్పెయిన్:—

స్పెయిన్దేశమునందలి సౌందర్యతిలకలందఱు గ్రాడనాలో నివసించుచున్నారు. అచ్చట తుమ్మెదఱెక్కలవంటి కురులచే నొప్పెడి చెంచుపడుచులు దేవాంగనలట్లు నృత్యమొనర్తురు.

ఆనందహృదయినులగు నా చెంచుపడుచులు లయతప్పక నృత్యాభినయము లొనర్చునపుడు తదనుసరణములుగ వీణానాదము, చిఱుతలు ధ్వనింపబడుచుండును. తన సహచారిణి వీణమీటుచుండ, చెంచుపడుచు తనహస్తములతో మృదువుగ తాళము వేయుచుండును. ఈపద్ధతిని చాలామంది స్పెయినుదేశపు ఆటకత్తెలు అభినయింతురు.

స్పెయిన్దేశములో నీనృత్యము మిగుల అభివృద్ధిని బడసియున్నది. అందునను ముఖ్యముగా సెవిల్లీలో ఆండలూసియన్లు ప్రదర్శించెడి నృత్యాభినయములు ఉత్కృష్టభావ ప్రదర్శనమును ప్రదర్శించుచు అత్యున్నతస్థితికి రాగల్గినవి.

టిబెట్టు:—

టిబెట్టుదేశస్థులకు ఈనృత్యముకడల నెంతయు నభిమానముగలదు. కాని వారు ఒకరిచుట్టు నొకరుతిరుగుచు మెల్లమెల్లగాపదములిడుచు,నట్లు దీర్ఘకాలమువరకు నృత్యముచేయుచుందురు. అట్టి నృత్యము ఎంత విసుగుదల బుట్టించునదైనను వారలకుమాత్రము మనస్సంతుష్టినికలుగజేయును. మఱియు మన్నుద్రొక్కుట మొదలగు పనులయందు గూడా వారలు లయదప్పక పదము లిడుచు, పదములబాడుచు, నృత్యమొనర్తురు.

వారినృత్యములలోనికెల్ల మిగుల నాకర్షణీయమగునది మతసంబంధమైన పైశాచికనాట్యము. ఇందు వారల మతగురువులుగూడ భయంకరములగు మేలిముసుగులదాల్చి పైశాచిక శిరోవేష్టములధరించి, తప్పెట్లు, పిల్లనగ్రోవులు, ఝల్లరులు మొదలగు వాయిద్యవిశేషముల ఘోషలతో ఒకరిచుట్టు నొకరు మెల్లగ తిరుగుచు నుందురు. ఆనృత్యము, వారలు దుష్కార్యాచరణులైనచో తీరనిభయంకరవిపత్తులకు లోను రాగలరనునది సూచించును.

ఈనృత్యములన్నియు పురుషులచేతనే యొనర్పబడును. అందు స్త్రీలెంతమాత్రము పాల్గొనరు.

పర్షియా:—

ఈదేశస్థులలోని గౌరవకుటుంబమునకు చెందినవారు నృత్యగానములను అభ్యసించుట హీనముగ పరిగణింతురు. ఈకళలు ప్రత్యేకముగ కొందరివ్యక్తులకు వృత్తులుగా పరిగణింపబడుచుండును. కాని ఆదేశములోని సాంఘికనియమ బాహ్యులగు చెంచుజాతివారు సర్వత్ర స్వేచ్ఛగాసంచరించుచుందురు. శ్యామవర్ణదేహులగు వారలపుత్రికలొక్కొకప్పుడుబహిరంగ ప్రదర్శనములలోదమ నృత్యగానాభినయముల బ్రదర్శించుచుందురు.

ఫిలిప్పైన్ దీవులు:—

వీరు జయగంటలనుధరించి, ప్రేక్షకుల యొడతెగని కరతాళధ్వనులచే నుప్పొంగుచు గావించెడి సమరనృత్యము ఎంతయు అనాగరికమై కాన్పించును. అట్లు వీరు నృత్యమునల్పుచుండునప్పుడు, ప్రేక్షకులకు భయంకర దృశ్యమొండు తోచును.

రుమేనియా:—

రుమేనియాలోని యువకులు, యొకచెంచు ఫిడేలు వాయించుచుండగ, గ్రామనాట్యమును సల్పెదరు.

కొన్నిజిల్లాలలో 'హోరా' యని ప్రసిద్ధివడసిన ఒకవిధమగు రొమేనియా జాతీయనృత్యము విశేషముగా పురుషులచేతనే యొనర్పబడును. అట్టి నృత్యములుచేయువారు ఒకరిచేతులను మఱియొకరి భుజములపైన వైచుకొనియో లేక ఒకరిచేతులను మఱియొకరు పట్టుకొనియో ధనురాకారముగ తిరుగుచు నృత్యముచేయుదురు. అట్టినృత్యములో విశేషముగా వారలపాదములు, మడమలు కదలుచుండును. చెంచులు గానముచేయుదురు. వారల గానామృతమును జవిగ్రోలని యెట్టివిందులుగాని, జన్మదినోత్సవములుగాని, వివాహములుగాని సాగజాలవు.

రొమేనీయులకు గల విలాసప్రదర్శనములలో పెక్కు నాట్యరంగ ప్రదర్శనములు గలవు. వానిలో అతిప్రాచీనమగు కాలుషేరు అనునది మిగుల విచిత్రముగనుండును. ఆదేశస్థులలో పెక్కుమంది యువకులకు నాట్యవిషయమై ప్రత్యేకముగా శిక్షణమొసగబడును. వారలు ఒకసంవత్సరములో కొన్నిరోజులు, అందు ముఖ్యముగా ఉత్సవసందర్భములందు పెక్కుయిండ్లముందు నృత్యమాడుదురు. వారు ఒకయూరినుండి మఱియొకయూరికి, ఒకజిల్లానుండి మఱియొకజిల్లాకు ప్రయాణమొనర్చుచు నందందు నృత్యముగావింతురు.

రష్యా:—

రష్యావారి విలాస కాలక్షేపణలు సంగీతమును వినుటయు, నృత్యమొనర్చుటయు నై యున్నవి. నగరములలోని పార్కులందు యెల్లప్పుడును మిలిటరీ బ్యాండువాయిద్య కాలక్షేపములు జరుగుచుండును. రష్యాదేశమువారందరును నృత్యమొనర్ప గలరు. వేసవికాలములందు బాలబాలికలు సాయంసమయములయందు విలాసార్థముగ గంతులువైచుచు పోవుచుందురు. వారలనుచూచి తక్కినవారందరును సంతసింతురు.

తుర్కీస్థానము:—

ఈదేశమువారు నృత్యమొనర్చునపుడు పొడుగైన గౌనుకోట్లను ధరించి నడుమునకు సన్నవిదట్టీలను కట్టుకొని ప్రేక్షకులకు నవ్వునుపుట్టించెదరు.

అమెరికా:—

ఆరిజోనాకు జెందిన హోపీఇండియనులయొక్క నృత్యము మతవిషయికమైనది. దానిపేరు సర్పనృత్యము. అది అతిప్రాచీనమైనది. అట్టినృత్యమును తమపూర్వులు 16వ శతాబ్దముయొక్క మధ్యకాలములో శ్వేతముఖులు అమెరికాలో కాలిడినపుడెట్లుగావించిరో అట్లే యిప్పటికిని ఆస్థలముననే యొనర్చుచున్నారు. ఆనృత్యమును గురించినవివరములను పేర్కొనుటలో విశేషమేమియు లేదు, గాని కొందఱు ప్రేక్షకులుమాత్రము ఆనృత్యము మిగుల భయంకరముగనుండునని నుడువుదురు. వారలు నృత్యమొనర్చునపుడు జీవములతోనున్న సర్పములను తమనోళ్ళయందును చేతులందును వుంచుకొందురు.

క్రొత్తమెక్సికోకును, ఆరిజోనాకును చెందిన కొంతమంది యిండియన్లు వర్షములు లేనికాలమందు నృత్యమొనర్చి వర్షమును రప్పించగలరు. ఇట్టి "వర్షనృత్యము"ను గావించునపుడు వారలు వింత వింతలగు మారువేషములుధరించి నృత్యమొనర్తురు. అట్టినృత్యమును వారలు తమ మతసంబంధమైన ప్రధానక్రియగా పరిగణించుదురేగాని విలాసార్థముగా నెన్నడును తలంపరు.

# శ్రీ ఎస్. జి. ఆచార్యాగారి యరెస్టు

మద్రాసునగరపు॥ వనియంతయు, 'సమదర్శిని' 'జన్మభూమి' మొదలగు పత్రికలకు సంపాదకులుగ నుండినట్టియు, ఎస్. జి. ఆచార్యాగారు, గతమాసము 24-వ తేదీని ఢిల్లీ కాంగ్రెసు తీర్మానములను బ్రాడ్వేయందలి లోన్ స్క్వేరునం దుపన్యసించినతర్వాత కొంతమంది వాలంటీర్లతో బయల్వెడలి, చేత నొక జాతీయధ్వజమునుధరించి, జాతీయగీతములను పాడుకొనుచు నూరేగించుచుండగా పోలీసు వారు వారికడ్డుతగిలి, వారిని మరలిపొమ్మనగా వారు నిరాకరించిరి. అందుపైన ఆచార్యాగారిని బెత్తములతోకొట్టి, పిమ్మట అరెస్టుచేసి, కమీషనరు కార్యాలయమునకు గొంపోయిరి. తక్కిన వాలంటీర్లను విడుదలగావించిరి.తర్వాత ఎస్. జి. ఆచార్యాగారిని జూన్ 6-వ తేదీవఱకు రిమాండునందుంచిరి.

# 'నాకొండ!'

శ్రీమతి మల్యాల వేంకటరత్నమ్మగారు

ఆరాత్రి సుదర్శనం పండువెన్నెలలో రాజిని పక్కలో బెట్టుకొని పవ్వళించింది. మలయానిలుడు తన ఇంద్రజాలపుచికలదండునుపంపి, ఒక్కత్రుటిలో మేనులు మఱపించాడు.

రాత్రి మూడుగంటలయింది. రాజికి మెలకువకల్గింది. తనకోమలహస్తములచే పక్కలోని తల్లినితడిమింది. లేచికూర్చుంది. నలుగడలపరికించింది. ఆకాశంకేసి తల యెత్తిచూచింది. బంగారుబంతివలెనున్న చందమామను 'అ...గో! పాప, అబ్బాయ్' అని వ్రేలితోచూపింది. 'దా! దా!' అనిపిలిచి ముఖం కొండంతచేసుకొని పక్కున నవ్వింది.

పిదప తల్లి కడుపెక్కి ఒక్కనిముసం పండుకొంది. మరల అప్పుడే లేచి అక్కడనేకూర్చుంది. తనముఖం తల్లిముఖంతో జేర్చి 'అ...మ్మ, అ...మ్మ' అని వదనమంతా చొంగలుకార్చింది.

తిరిగిలేచికూర్చుని 'అమ్మ! అమ్మ!' అని తనమృదులకరములచే గర్భముపై బాదినది. వ్రేళ్లు తల్లినాసికారంధ్రముల జొనిపి కిలకిలమని మందహాసం చేసింది.

